అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ములుగు - జనగామ

12 పేజీలు | బుధవారం 30 ఆగస్టు 2023 | www.navatelangana.com



అర్హులందరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం మండలం లోని లక్నవరం చెరువు వద్ద ఓటర్ నమోదు, ఓటు ప్రాధాన్యతపై ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాల్గొని సెల్ఫీ స్టాండ్‌ను ప్రారంభించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదుపై ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, సీఈఓ ప్రసూన రాణీ , డీడబ్ల్యూఓ ప్రేమలత, డీఎంహెచ్ఓ అప్పయ్య,



డీసీఓ సర్దార్ సింగ్, డీసీఎస్ఓ అరవింద్ రెడ్డి, సీపీఓ ప్రకాష్, డీఏఓ గౌస్ హైదర్, డీపీఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, తహసిల్దార్లు ఎన్. విజయ భాస్కర్, రాజ్ కుమార్, గోవిందరావుపేట్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, కలెక్టరేట్, ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయుల, యువతీ, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







జనగామలో పొలిటికల్ వార్





కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో తుఫాను
ఎటూతేలని టికెట్ వ్యవహారం
అందోళనలో అభ్యర్థులు
అయోమయంలో పార్టీల శ్రేణులు

నవతెలంగాణ-జనగామ

జనగామ నియోజకవర్గంలో పొలిటికల్ వార్ ముదురుతుంది. టికెట్‌ల వ్యవహారం మరింత ఝటిలమవుతుంది. నియోజకవర్గంలోని అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు నేటికి అభ్యర్థులను ప్రకటించడం వెనుకాడుతున్నారు. అధిష్టాం నాయకులను మెప్పు పొందేందుకుగాను ఎవరికి వారు బల నిరూపణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎవరికి వారు విడిపోయి వారి వారి వర్గాలను చేరదీసుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనితో పాటుగా తమకు అనుకూలంగా ఉన్న అధినాయకుల ప్రత్యక్షం కోసం హాదరాబాద్, ఢిల్లీకి చెక్కర్లు కొడుతున్నారు. ప్రధానంగా అధికార పార్టీ బీఆర్ఎస్‌లో టికెట్ కోసం తీవ్ర పోటి నెలకొంది. జనగామ నియోజక వర్గం నుంచి ఈసారి ఎలాగైనా తనకే టికెట్ రావాలని వారు చేయని ప్రయత్నాలు అంటూ లేవని చెప్పవచ్చు.

స్వంత పార్టీలోనే పోరు.....

అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్షపార్టీ కాంగ్రెస్ స్వంత పార్టీలలోనే ఒకరినోకరు బద్ద శత్రువుగా మారారు. ఒకరిపైనొకరు తీవ్ర విమర్షలు చేసుకుంటున్నారు. బహిరంగ సమావేశలతో పాటు కార్యకర్తల, ప్రజల ముందు ఆశావాహులు బహిరంగంగా ఒకరిపైన ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ విమర్శలు అధినాయకత్వానికి తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది.

అధికార బీర్ఎస్‌లో తీవ్ర పోటీ...

అధికార బీఆర్ఎస్ పార్టీలో టికెట్ కోసం తీవ్ర పోటి ఉంది. రాష్ట్రంలో టికెట్ ప్రకటించిన నాలుగు నియోజక వర్గాలలో జనగామ నియోజక వర్గం అత్యంత ప్రాధాన్యత చోటు చేసుకుంటుందని చెప్పవచ్చు. ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులుగా చెప్పుకునే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మరో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివార్‌రెడ్డిలు త్రీవ పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తమకు టికెట్ రాకుండా అడ్డుకునేందుకు డబ్బుల సంచులతో పల్లా వస్తున్నాడని భహిరంగా చేస్తున్న విమర్శలు పార్టీ వర్గాల్లో అయోమయానికి గురిచేస్తున్నాయి. ఎమ్మెల్సీ పల్లా రాజెశ్వర్ రెడ్డి ప్రజా ప్రతినిధులయిన కొందరు సర్పంచ్‌లను, కౌన్సిలర్లను, పీఎస్‌సీఎస్ చైర్మెన్లు, మున్సిపల్ చైర్మెన్లను గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్‌కు తీసుకెల్లి స్వయానా సీఎం కేసీఎంను కలిసే క్రమంలో రెడ్‌హాడ్‌ండ్‌గా ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి దొరికినట్లుగా వారిని ప్రశ్నించినట్లుగా తెలుస్తుంది. అప్పటి నుంచి నేటివరకు పల్లా, ముత్తిరెడ్డిల మధ్య ప్రచ్చన్న వార్ జరుగుతుందని చెప్పవచ్చు. ఇక పోతే కేటీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉంటాడని చెప్పుకునే మరో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తమ దైన పద్దతిలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అలాగే మరో వ్యక్తి ఆఫ్కో మాజీ చైర్మెన్ మండల శ్రీరాములు బీసీలకు సీఎం కేసీఆర్ ప్రాదాన్యత ఇస్తున్నారని, తమకే జనగామ బీఆర్ఎస్ టికెట్ వస్తుందని, అందుకే టికెట్ హెూల్డ్‌లో పెట్టినట్లుగా ప్రచారం చేసుకుంటున్నాట్లు తెలుస్తుంది. అలాగే మరో వ్యక్తి గతంలో జనగామ టీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జీగా పనిచేసిన ఉమారాణి పేరు వినబడుతున్నట్లు తెలుస్తుంది. ఎది ఏమయినా బీఆర్ఎస్ టికెట్ ప్రస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల మధ్యనే ఉంటుందని ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.




అయోమయంలో నాయకులు, కార్యకర్తలు...

బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఎవరికి ప్రకటించక పోవడంతో అభ్యార్థి ఎవరనేది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడిపోవయరు. ఒక పక్క ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, మరోపక్క పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో పాటు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు తమకు అనుకూలంగా ఉన్న ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను పిలుపించుకోని రహాస్య సమావేశాలు పెడుతున్నట్లు తెస్తుంది. వారు హాజరైన ఫోటోలు వాట్సాహాప్‌లలో, సోషల్ మీడియాలలో చెక్కర్లు కొడుతున్నాయి. ఏ నాయకుడు పిలుస్తే వేల్లాలో, ఎవరికి పార్టీ టికెట్ ఇస్తుందో, ఎవరికి దగ్గరగా ఉండాలో తెల్చుకోలేక పార్టీ శ్రేణులు అయోమయంలో పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది.

చేతిలో వార్...

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం గట్టిపోటీ ఉందని చెప్పవచ్చు. మాజీ యిపీసీసీ అద్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిల మధ్య తీవ్ర పోటి నెలకొంది. బీసీ కార్డుతో పాటు సీనియర్ల లీస్టులో చేరిన పొన్నాల దానిని ఆసరగా చేసుకోని డిల్లిలో చక్రం తిప్పుతున్నట్లుగా తెలుస్తుంది. అలాగే ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆశిస్సులు తమకే ఉందని తమకు ఎలాగైన కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ తమకు తప్పక వస్తుందనే దీమతో ఉన్నాడు. ఈ మధ్య జిల్లా కాగ్రెస్ పార్టీ అద్యక్ష పదవి వచ్చిన కొమ్మూరిని పొన్నాల వర్గీయులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఏదీ ఏమయినా అధికార, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన పార్టీలు ఎవరికి టికెట్ ఇస్తుందో తెలియక ఆయాపార్టీల నాయకులు, కార్యకర్తలు అయోమయం స్థితిలో ఉన్నారి చెప్పవచ్చు. వీలైనంత త్వరగా తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎరబ్రెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించిన మొదటి విడత జాబితాలో మంత్రి ఎర్రబెల్లి పేరును ప్రకటించారు. 2016లో టిడిపి పార్టీకి రాజీనామా చేసిన మంత్రి ఎర్రబెల్లి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎర్రబెల్లి 2019లో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మంత్రివర్గంలో అత్యంత కీలకమైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు వెన్నంటి ఉంటూ సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం తీర్చి దిద్దేందుకు వేల కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. నియోజకవర్గ ప్రజలకు త్రాగు సాగునీరు అందించడంలో మంత్రి ఎర్రబెల్లి ఎనలేని కృషి చేశారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడిలను టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి ఎర్రబెల్లికే దక్కింది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పల్లెల్లో, ఆవాస ప్రాంతాల్లో సిసి రోడ్లను నిర్మాణాలను పూర్తి చేశారు. ప్రతి మారుమూల పల్లెకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించారు.

ఎర్రబెల్లి జననం...

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి ఆదిలక్ష్మి జగన్నాథ రావు దంపతులకు 1956 జూలై 4న మంత్రి ఎర్రబెల్లి జన్మించారు. మంత్రి ఎర్రబెల్లి కి ఉషారాణి తో వివాహం జరిగింది. ఇద్దరూ సంతానం. కుమారుడు ప్రేమ్ చందర్‌రావు, కుమార్తె ప్రతిమా రావు. మంత్రి ఎర్రబెల్లి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు.

రాజకీయ నేపథ్యం...

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1982లో రాజకీయ ప్రవేశం చేశారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీలోలో చేరి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1982లో ఎన్టీ రామారావు ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా, వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 1983లో ఉమ్మడి రాష్ట్రంలో గల శ్రీకాకుళం జిల్లా అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. 1983లో ఎన్టీ రామారావు స్థాపించిన టిడిపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా వర్ధన్నపేట నియోజకవర్గంలో పోటీచేసి ఓటమిని చవిచూశారు. ఓటమిని విజయంగా భావించిన మంత్రి ఎర్రబెల్లి పార్టీ కార్యక్రమాల్లో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించారు. 1987లో పర్వతగిరి మండలం కల్లెడ సొసైటీ చైర్మన్గా గ్రీవంగా ఎన్నికై ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు, ప్రజలకు వెన్నంటి ఉన్నారు. 1994లో సాధారణ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా వర్ధన్నపేట నుండి పోటీ చేసి విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.1997లో ఉమ్మడి వరంగల్ జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1998లో టిడపి ప్రతిష్ట పెంచే రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. 1999లో వర్ధన్నపేట నుండి రెండవసారి టిడిపి ఎమ్మెల్యేగా విజయం సాధించి ఎన్టీరామారావు ప్రభుత్వంలో ప్రభుత్వ విప్పుగా నియమించబడ్డారు. 2001లో ఉమ్మడి జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 2004లో టిడిపి నుండి మూడవసారి వర్ధన్నపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2005 2007లో జరిగిన టిడిపి మహానాడులో పోలీస్ బ్యూరో సభ్యునిగా ఎన్నికయ్యారు. 2,8లో పార్లమెంటు ఉప ఎన్నికకు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. మూడు పర్యాయాలు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా విజయం సాధించి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగులతో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందారు. డి లిమిటేషన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి వైపు మొగ్గు చూపారు. 2009లో పాలకుర్తి నియోజక వర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి అత్యంత స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. 2011లో టిడిపి తెలంగాణ ఫోరం కన్వీనర్ గా ఎన్నికై 2014లో బాబ్లీ ప్రాజెక్టు కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉద్యమాలు చేశారు. బాబ్లీ ప్రాజెక్టు కోసం పోరాటం చేసిన మంత్రి ఎర్రబెల్లిని మహారాష్ట్ర పోలీసులు లాటి చార్జి చేసి విచక్షణ రహితంగా గాయపరిచారు. బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో జైలు జీవితాన్ని గడిపారు. 2014లో తెలంగాణ రెండవ దశ మహెూన్నతమైన ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా టిడిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 2014లో విజయం సాధించిన ఎర్రబెల్లి దయాకర్ రావు టిడిపి పక్షాన శాసనసభ పక్ష నేతగా ఎన్నికయ్యారు. 2016 ఫిబ్రవరి 10న టిడిపికి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2016 ఫిబ్రవరి 25న సీఎం కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ లో చేరారు.

2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావు పోటీ చేసి 53 వేలతో ఆరవసారి విజయం సాధించారు. 2019 ఫిబ్రవరి 19న



సీఎం కేసీఆర్ మంత్రివర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అబివృద్ధి నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి


సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్



నవతెలంగాణ-జనగామ

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన గౌరవ వేతనం ప్రకటించిన నాటి నుంచి ఏరియర్స్‌తో సహా కలిపి చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం(సీఐటీయూ)జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ భవనంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సమావేశం యూనియన్ జిల్లా నాయకురాలు గంధమల్ల ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి 2022 మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ. 2000 పెంచుతున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు.15 నెలల తర్వాత మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి విద్యాశాఖ అధికారి కరుణశ్రీ జులై నెల నుంచి గౌరవ వేతనంతో పాటు పెండింగ్ వేతనాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కానీ ప్రకటనలు పేపర్ వరకే పరిమితమైనట్లు విమర్శించారు.కార్మికులు బిల్లులు రాక అర్ధాకలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక దఫాలు మంత్రి గారికి వినతి పత్రాలు సమర్పించిన నేటి వరకు బిల్లులు ఇవ్వ కపోవడం విడ్డూరమని అన్నారు. అధికారులు బిల్లులు చెల్లించక పోయిన చెల్లించామని అధికారులు తప్పుడు సమాచారం కార్మికులకు చేరవేస్తున్నారని ఇది సరైనది కాదని అధికారులకు సూచించారు. తాటిపండు పడ్డ చందంగా నిత్యవసర సరుకులకు పెరుగుతున్న ధరలతో అప్పులు తెచ్చి పెట్టలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పాత మెనూ పెట్టడానికి దిక్కు లేకపోగా అదనంగా రాగి జావా చేయాలని దానికి ఎలాంటి రుసుము చెల్లించకుండా కార్మికులను బెదిరించి చేయించడం సరైనది క కాదన్నారు.కొత్త మెనూకు సంబంధించి బడ్జెట్ కేటాయించి ఒక్కొక్క విద్యార్థికి స్లాప్ రేటు 15 రూపాయలుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు మన ఊరు మనబడి నిధుల నుండి పోస్టల్ బీమా సౌకర్యం కల్పించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కార్మికులు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడతా ఉన్నారు. కాబట్టి ప్రభుత్వము వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను, పెంచిన గౌరవ వేతనం చెల్లించాలని అన్నారు. పెండింగ్ బిల్లులు పెంచిన గౌరవ వేతనం కొరకై సెప్టెంబర్ నాలుగున అన్ని మండల కేంద్రాలలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించాలని అప్పటికి బిల్లులు గౌరవ వేతనం,ఏరియల్స్ తో సహా కలిపి చెల్లించకపోతే సెప్టెంబర్ 13వ తేదీన చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలోయూనియన్ నాయకులు యాసారపు కిష్టయ్య, బొల్లం లీల, ఎండి ఆసియా బేగం, పాలమాకుల వసంత, మేడ శ్యామల, సంతోష, హసీనా తదితరులు పాల్గొన్నారు.
















బాధితుని కుటుంబాన్ని...

ప్రభుత్వం ఆదుకోవాలి

ముత్తారం ఎంపీటీసీ మానస భాస్కర్



నవతెలంగాణ-పాలకుర్తి

ఇంట్లో గ్యాస్ పేలి సర్వం కోల్పోయిన బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని డబుల్ బెడ్ రూమ్ ఇంటిని నిర్మించి ఇవ్వాలని ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని దంతలగడ్డ తండాకు చెందిన ధారావత్ బిక్షం ఇంట్లో సోమవారం గ్యాస్ పేలి ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో సర్వం కోల్పోగా మంగళవారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ బాధితుని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పూరి గుడిసెలలో గ్యాస్ పేరడం వల్ల ఇండ్లు పూర్తిగా ధ్వంసం అవుతుండడంతో పాటు ఇంట్లో ఉన్న సామాగ్రిని సర్వం కోల్పోతున్నారని తెలిపారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం హామీలు అమలు కాకపోవడంతో పేదలకు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి బాధితుని కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా సహాయం అందించి డబుల్ బెడ్ రూమ్ ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొబ్బల రమేష్, చిలువేరి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాపురం స్వామి, పోర్ల దుర్గయ్య, యాకయ్య, ఇస్లావత్ నరేష్, శంకపల్లీ సోమయ్య, బోయిని వెంకటేశ్వర్లు, కృష్ణ, నలమస అయోధ్య, పులి రాములు, గ్యార మధు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో...

సిద్ధార్ధ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ విద్యాలయం విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కరాటే మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ తెలిపారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ మెట్రో గార్డెన్స్‌లో జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ మాస్టర్ ఎం.ఎస్ పాషా ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రెండవ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్‌లు సన్మానించి అభినందించారు. రాష్ట్ర జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు వస్తున్నారని అన్నారు. మరిన్ని పోటీల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కరాటే పోటీల్లో కటాస్ , స్పారింగ్ విభాగాలలో జి.రిషి కుమార్ (గోల్డ్), జి.సిద్ధార్థ (సిల్వర్), జి.అర్జున్ (సిల్వర్), బి.రాజన్ (బ్రాంజ్), వి.సాత్విక్ (గోల్డ్), కె. హన్విశ్రీ (బ్రాంజ్), జి.ప్రభంజన్ కుమార్ (సిల్వర్) మెడల్స్‌ను సిద్ధార్థ విద్యార్థులు ఛాంపియన్ ట్రోఫీని సాధించారని దేవేందర్ తెలిపారు.



ప్రజల చూపు కాంగ్రెస్ వైపే

ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాస్కర్ గౌడ్



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, ప్రజల చూపు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూనే ఉందని, మోసాలకు ప్రజలు విసిగిపోయారని తెలిపారు. పాలకుర్తిలో అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు నిశ్శబ్దంగా ఉన్నారని తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు విరక్తి కలిగిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేస్తుందని ప్రజల్లో విశ్వాసం ఉందని అన్నారు. ఎన్నికల హామీలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామస్థాయి నాయకుల ఆగడాలు పెరిగిపోయాయని విమర్శించారు. బీసీలకు బీసీ బందు ఇస్తానన్న ప్రభుత్వం బీసీలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ నేటికీ బీసీ బందు నోచుకోలేదని తెలిపారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే గృహలక్ష్మి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

నిశ్శబ్దంగా ఉన్న ప్రజలు పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రతి గ్రామానికి పల్లెకు గడప గడపకు తీసుకువెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభల్లో వెల్లడించిన డిక్లరేషన్ల పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని చూస్తున్నారని అన్నారు. రోజుల తరబడి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుచున్న సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ధరణి పేరుతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు నేటికీ మోసపోతూనే ఉన్నారని అన్నారు. నిశ్శబ్దంగా ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు.

తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం

నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

కార్యకర్తలు కలిసి కట్టుగా సైనికుల్లా పని చేయాలి

ఏఐసీసీ పరిశీలకులు రవీంద్ర ఉత్తమ్ రావు దల్వి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని ఏఐసీసీ పరిశీలకులు, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ రవీంద్ర ఉత్తమ్ రావు దల్వి అన్నారు. డివిజన్ కేంద్రంలోని మంగళవారం ఏర్పాటుచేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తమ్‌రావుదల్వి మాట్లాడుతూ నియోజక వర్గంలో దళిత బిడ్డని గెలిపించు కోవాలన్నారు.గ్రూపులను పక్కనబెట్టి బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని, కడియంను ఓడించి,కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు. నియోజకవర్గంలో ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రం లో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈసమావేశంలో రాష్ట్ర అబ్జర్వర్ శోభారాణి, జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొండా మురళీధర్‌రావు, రవళి, నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర, నాయకులు దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ బొల్లపల్లి కృష్ణ, డాక్టర్ రాజమౌళి, అమృత రావు, చే పూరి వినోద్, అనిల్, దిలీప్ రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

ఎంపీపీ కళింగరాజు



నవతెలంగాణ-జనగామ

పేదలకు అవసరార్థులకు సహాయం చేసేలా ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చు కోవాలని జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు సహాయం చేయడం అభినందించదగిన విషయమని జనగామ ఎంపీపీ కళింగ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని షామీర్‌పెట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు హిమబిందువు సహకారంతో క్రీడాపరికరాలు,టీచింగ్ లెర్నింగ్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం సుధీర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మేకల కళింగ రాజు మాట్లాడుతూ సేవా తత్పరతతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు హిమబిందు రూ. 10 వేలు విలువగల పరికరాలను అందజేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆశించారు. పరికరాల పంపిణీ అనంతరం పరికరాల దాత ఉపాధ్యాయురాలు హిమబిందువు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సహాయం చేయడం సంతృప్తిని ఇస్తుందని, మరిన్ని సహాయకార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు పాల్గొని మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగియుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూటీఎఫ్ మండల బాధ్యురాలు హిమబిందువును అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్‌పర్సన్ సోమనబోయిన అశ్విని, వార్డ్ సభ్యులు డానియేలు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జెడ్‌పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు ఫాతిమా మేరీ, నీలిమ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విశ్రాంత ఉపాధ్యాయుడు, ఎమ్మెల్యే రాజయ్య గురువు చింతకుంట్ల ఇంద్రసేనా రెడ్డి మరణించగా, మంగళవారం ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గురువుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. చదువును మధ్యలోనే ఆపగా తనను ప్రోత్సహించడం వల్లనే ఇంతటి గొప్ప స్థాయిలో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ సింగపురం దయాకర్, కనకం గణేష్, శ్రీనివాస్, మారేపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారుల సూచనల మేరకే...

ఎరువులు, పురుగుల మందులు వాడాలి : జిల్లా వ్యవసాయ అధికారి కెఏ గౌస్ హైదర్



నవతెలంగాణ - ములుగు

రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఎరువులు,పురుగుల మందులు వాడాలనీ జిల్లా వ్యవసాయ అధికారి కెఏ గౌస్ హైదర్ తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ మాట్లాడుతూ.... స్వల్పకాలిక పంటలు వేసుకోవాలని, ఏదైనా తెగులు వచ్చినప్పుడు మీకు అందుబాటులో ఉన్న ఏఈఓలను అడిగి ఎరువులను, పంట పురుగు నివారణకు మందులను పిచికారి చేయాలన్నారు. అవగాహన లేకుండా తెగుళ్లపై పురుగులు లేకుండా పురుగుల మందు పిచికారి చేస్తే పెట్టుబడి అధిక పెట్టుబడి అయి రైతులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. పంటలపై, పంటకు వచ్చిన తెగుళ్లపై ఏఈఓలను అడిగి వారి సలహాలను పాటించాలన్నారు. వ్యవసాయ రంగం ఒకప్పుడు సంక్షోభంలో కూరుకొని అల్లాడిన తెలంగాణ, వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించడంలోనూ, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలోనూ, ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందన్నారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని, రసీదు లేకుండా ఎలాంటి విత్తనాలు కొనుగోలు చేయరాదని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై కేసులు





నమోదు చేస్తున్నామని, ఎరువుల వ్యాపారులు కూడా నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని, రసీదులు లేకుండా రైతులకు విత్తనాలు విక్రయించవద్దని ఆయన సూచించారు. జిల్లాలో రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు 83 వేల 448 మంది రైతులకు 63 కోట్ల 99 లక్షలను వారి ఖాతా లలో జమ చేసినట్టు తెలిపారు. రైతు బీమా పథకం జిల్లాలో ఇప్పటివరకు 1009మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.50కోట్ల45 లక్షలు ఈ పథకం కింద రైతుల నామినీల ఖాతాలలో జమ చేసినట్టు చెప్పారు. ఉద్యానవన శాఖలో తెలంగాణ సూక్ష్మ నీటి సేద్యం పథకంలో భాగంగా 427 ఎకరాల్లో బిందు సేద్యం పరిక రాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమీకృత జాతీయ నూనె గింజల, పామ్ ఆయిల్ పథకంలో భాగంగా 140మంది రైతులకు 271 ఎకరాలలో మొక్క లను నాటించినట్టు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 536 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకానికి 305మంది రైతులను ఎంపిక చేశామన్నారు.



వరి స్వల్పకాలిక విత్తనాలు

ఆగస్టు చివరి వరకు నాట్లు వేసుకోవచ్చు

మండల వ్యవసాయ అధికారి

ఎం సంతోష్



నవతెలంగాణ- ములుగు

వరి స్వల్పకాలిక విత్తనాలను ఆగస్టు చివరి వరకు నాట్లు వేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎం సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి, పత్తి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. వరి స్వల్పకాలిక వంగడాలు ఆగస్టు చివరివారం వరకు నాట్లు వేసుకోవాలనీ ఇంకా ఆలస్యం అయిన ఎడల దిగుబడి తగ్గే అవకాశం ఉందనీ, ఆలస్యంగా వేసే వరి నాట్లలో మొక్కల సంఖ్య ఎక్కువ వచ్చేలా చూసుకోవాలన్నారు. ముందుగా వేసిన వరి పొలాల్లో నాటు వేసిన 25 రోజుల వ్యవధిలో గుళికలు వేసుకోవాలనీ,కార్బప్యూరిన్ 3జి 10 కిలోలు ఎకరాకు వేసుకుంటే కాండంతో వచ్చు పురుగు, ఉల్లికూడు రాకుండా అరికట్టవచ్చునని తెలిపారు.వెదజల్లే పద్ధతిలో వేసిన పొలాల్లో గడ్డి నివారణకు పెనాక్సులం 1-02 శాతం, సైనాలొ ఫోబాటైల్ కలిపి ఉన్న మందును గడ్డి లేత దశలో ఉన్నప్పుడు ఎకరాకు 800 ఎంఎల్ పిచికారి చేస్తే అన్ని రకాల కలుపు నివారించవచ్చుమని అన్నారు.ప్రస్తుతం పత్తి పంటలో కొన్నిచోట్ల రసం పీల్చే పురుగుల ఉధతి గమనించడం జరిగిందనీ, దీని నివారణకు సిప్రోనిల్ 2.5 ఎంఎల్,లీటర్ లేదా ఈ ఇమీడ క్లోప్రిడ్ 17.8 శాతం ఎస్ఎల్ 60ఎంఎల్,ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలని గుర్తు చేశారు.ఎరుల వ్యాపారులు నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించరాదని రైతుకు తప్పనిసరిగా కొనుగోలు బిల్లు ఇవ్వాలని తెలిపారు.

తెలంగాణ కుంభమేళా.. మేడారం మహా జాతర..

నవతెలంగాణ -తాడ్వాయి





తెలంగాణ కుంభమేళా.. మేడారం మహా జాతర ఆసియా ఖండంలో జరిగే అతిపెద్ద ఆదివాసి మహా సమ్మేళనం సమ్మక్క-సారలమ్మ జాతర. కోటికి మందికి పైగా భక్తులు వస్తారు. 1996 లో ఈ జాతరను అప్పటి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించగా.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మేడారం జాతకు ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. వచ్చే సంవత్సరం 2024, ఫిబ్రవరి 14న మాఘ శుద్ధ పంచమి నాడు మండమెలిగే పండుగతో అమ్మవార్ల జాతర ప్రారంభమ వుతుంది. మేడారం మహాజాతర వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరి 21 నుండి 28 తేదీల మధ్య మహాజాతర జరగనుంది. రెండేళ్లకొకసారి జరిగే ఈ మహా జాతరలో ఆదివాసీ గిరిజన దైవాలుగా కొలువబడే సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకునేందుకు కోటిమందికి పైగా సందర్శకులు వస్తారు. 2024, ఫిబ్రవరి 14న మాఘ శుద్ధ పంచమి నాడు మండమెలిగే పండుగతో అమ్మవార్ల జాతర ప్రారంభమవుతుంది. 21వ తేదీ మాఘశుద్ధ ద్వాదశి బుధవారం సాయంత్రం గుడి మెలిగే పండుగతో పాటు సారలమ్మ దేవత, గోవిందరాజులు, పగిడిద్దరాజులు గద్దెలకు చేరుకుంటారు. ఆ రోజునుండే అసలైన మేడారం జాతర మొదలవుతుంది. 22వ తేదీ మాఘశుద్ధ త్రయోదశి గురువారం కంకవనం గద్దె మీదకు వచ్చుట, సాయంత్రం సమ్మక్క గద్దె మీదకు చేరుకుంటారు. 23వ తేదీ మాఘ శత్రుదశి శుక్రవారం సమ్మక్క-సారలమ్మ దేవతలు, గోవింద రాజులు, పగిడిద్దరాజుకు భక్తులు మొక్కులు చెల్లిస్తారు. 24వ తేదీ మాఘశుద్ధ పౌర్ణమి శనివారం రోజు దేవతలు వనప్రవేశం చేస్తారు. ఫిబ్రవరి 28 మాఘశుద్ధ బహుళ పంచమి బుధవారం రోజు తిరుగు వారం పండుగను నిర్వహిస్తారు. విలక్షణమైన జీవన విధానం ఉన్న ఆదివాసీలు.. ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలతో జీవిస్తారు. ప్రకతితో మమేకమై ఈ గిరిజనులు ప్రధానంగా ఆరాధించే దేవతలు మేడారం సమ్మక్క సారలమ్మ. ఫిబ్రవరి 21న బుధవారం.. కన్నెపల్లి నుంచి సాలమ్మను గద్దెలపైకి తీసుకురా నున్నారు. అదే రోజు పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును, ఎటునాగారం మండలం కొండాయి నుంచి గోవిందు రాజులను మేడారం గద్దెలపైకి పూజారులు తీసుకొస్తారు. 22న గురువారం.. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకొచ్చి.. గద్దెలపై ప్రతిష్టిస్తారు. 23 శుక్రవారం.. వనదేవతలు గద్దెలపై కొలువు తీరుతారు. వనదేవతలు గద్దెల మీద కొలువుతీరిన రోజు నుంచి కోట్లాదిమంది గిరిజనులు, గిరిజనేతరులు మొక్కులు చెల్లించుకోవడానికి వస్తారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యాన్ని బంగారాన్ని(బెల్లం) సమర్పిస్తారు. సమ్మక్క గద్దె చేరే సమయంలో కోడిపుంజులను గాలిలో ఎగరవేసి ఆరగింపు చేస్తారు. 24న శనివారం.. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు మళ్లీ వన ప్రవేశం చేస్తారు. మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం విస్తత ఏర్పాట్లు చేస్తుంది. జాతరకు కొన్ని నెలల ముందు నుంచే సందర్శకులకు సౌకర్యాలు కల్పిస్తుంది. ఈ మహా జాతరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా చతిస్గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు.


పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు

సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా...

సమ్మక్క సారలమ్మ జాతర గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతిబింబిస్తుంది. సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 సంవత్సరం వరకు సిరిగల గుట్ట పై కేవలం గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు. కానీ 1940 తర్వాత భక్తుల సంఖ్య పెరిగింది. గిరిజనేతరులు కూడా జాతకుడు రావడం ప్రారంభించారు. అప్పటినుంచి మేడారం జాతర జరుగుతోంది.

హామీల అమలులో కేసీఆర్ విఫలం : టీడీపీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలను అమలు కేసీఆర్ విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ ఇంచార్జీ పుట్ట రజ నీకాంత్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ మంగళవారం ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ఇల్లు నిర్మాణానికి ఖాళీ స్థలమున్న పేదలకు రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతి 3016, ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. పంట భీమా ప్రవేశ పెట్టి, రైతులకు లక్ష రుణమాఫీ వడ్డీతో సహా చెల్లించాలన్నారు. ధరణి లోపాలను సరిచేయాలని, అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నా గిరిజన రైతులకు పోడుపట్టాలు ఇవ్వాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా నియో జకవర్గ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, తెలుగు రై తు ప్రధాన కార్యదర్శి వకోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు ప్రసాద్ బాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి మోహన్ నాయక్, వరంగల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, బత్తిని ఎల్లయ్య గౌడ్, కనుక చారి, సోమ నరసయ్య, కలకోట రమేష్, బొడ్డు సిద్ది రాములు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మద్దతు కోరిన ఏఎన్ఎంలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సెప్టెంబరు 2న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని చేస్తున్న నిరసన దీక్షకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డిని ఏఎన్ఎంలు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంట్రాక్టు ఏఎన్ఎంలు పలువురు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నెలలు తరబడి దీక్ష చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడంలో కరోనా సమయంలో కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ కూడా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు వైద్య సేవలు అందించారన్నారు. ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు.



షటిల్ బ్యాట్మెంటన్ కిట్ యువతకు అందజేసిన

బబ్బురి శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-బిదేవరుప్పుల

క్రీడలు మానసికల్లాసానికి దోహదపడతాయని యువత చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపి రాణించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు సామాజికవేత్త బబ్బురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఇటీవలే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా పెద్దమడూరు గ్రామ యువతకు పెద్ద ఎత్తున వాలీబాల్ క్రికెట్ కిట్స్ అందించి యువతను ప్రోత్సహించిన విషయం తెలిసిందే .జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దమడుర్ ఆదర్శ యువ మండలి యువకుల కోరిక మేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుదేశానుసారం యువజన సంఘానికి షటిల్ బ్యాట్మెంటన్ కిట్ ల ను అందజేసి క్రీడా మైదానాన్ని కూడా తయారు చేయిస్తున్నట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడతాయని యువత క్రీడలపై మక్కువ చూపి క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.యువత మాట్లాడుతూ యువకులకు సహాయ సహకారాలు అందిస్తూ క్రీడా సామాగ్రి అందజేసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, యువజన సంఘం అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, ఉపేందర్, సంతోష్, సంపత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు

సింగపురం ఇందిర వర్సెస్ దొమ్మాటి సాంబయ్య

ఇరువర్గాల నాయకుల తోపులాట



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌లో వర్గపోరుభగ్గుమన్నది. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో సింగపురం ఇందిరా వర్సెస్ దొమ్మాటి సాంబయ్య వర్గీయులు వారి వారి నాయకులను జై కొడుతున్న క్రమంలో ఇరువర్గాల్లో నాయకుల తోపులాడుకున్నారు. వెంటనే మాజీ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి ఇరువర్గాలను సమన్వయం చేయడంతో గొడవ కాస్త సద్దుమణిగింది.రాష్ట్ర పరేశీలకురాలు శోభా రాణి పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్గాలు పక్కనబెట్టి కలిసి కట్టుగా పార్టీ గెలిపించడంలో పాటుపడాలని తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

కొమ్మూరిని కలిసిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా లింగాల గణపురం ఎంపీటీసీ కేమె డీ బిక్షపతి, కుందారం ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్, లింగాల గణపురం మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బర్ల కుమార్, సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య కలిసి శభాకాంక్షలు తెలియజేశారు. .



అధిష్టానమవకాశమిస్తే
ప్రజలకు అందుబాటులో ఉంటా...

ఎస్ఎస్కే ఆసుపత్రులతో ప్రజలకు మెరుగైన సేవలు

స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్ బరిలో డాక్టర్ కృష్ణ

హత్ సే హత్ జోడో యాత్రతో తనదైన మార్క్

కాంగ్రెస్ పార్టీ యువనేత డాక్టర్ బొల్లపల్లి కృష్ణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ అంటేనే... ప్రజల్లో ఎంతో గొప్ప ఆదరణ ఉన్నది.. అధినాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో.... స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో గొప్ప వైద్య వృత్తిలో ఉంటూ... గొప్ప ప్రజా స్వామ్య పార్టీ కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి సమక్షంలో చేరారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య విభాగం) డా.బొల్లపల్లి కృష్ణ. నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలం కోమల్ల స్వగ్రామం. స్థానికంగా ప్రాథమిక విద్యను పూర్తిచేసి, ఉన్నత విద్యను హైదరాబాదులో అభ్యసించి, ఎంబిబిఎస్ పూర్తి చేసి, గుండె వైద్య నిపుణులుగా జనగామ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఒక ఆలోచనతో జిల్లా కేంద్రంలో 2018లో ఆసుపత్రి, నియోజక వర్గ కేంద్రంలో కూడా స్థాపించారు. గుండె సంబధిత చికిత్స కోసం 70కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి. హైదరాబాద్, వరంగల్ వంటి ముఖ్య పట్టణాలకు కేంద్ర బిందువుగా ఉన్న జనగామ కేంద్రంలో మొట్ట మొదటగా జనగామ జిల్లాలో గుండె చికిత్స మెరుగైన సేవలు అందుబాటులో ఉంచడంతో ఇక్కడి ప్రాంత ప్రజలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధునాతన పద్ధతుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అనతి కాలంలోనే మంచి వైద్యులుగా గుర్తింపు తెచ్చుకున్నారు.

నేను సైతమంటూ... కరోనా ఆపద కాలంలో మెరుగైన వైద్యం...

ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి వైద్య సేవలు అందించారు. కరోనా సోకిన వ్యక్తిని కన్నవారితో పాటు కట్టుకున్న వారు కూడా ముట్టుకునేందుకు సాహసం చేయని విపత్కర సమయంలో ఎస్ఎస్కే ఆసుపత్రి మాత్రమే..2000 మందికి సేవలు అందించి ప్రాణాలు కాపాడి గొప్ప పేరు, ప్రజల మన్ననలు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా కొన్ని ఆసుపత్రులకు భిన్నంగా ఎస్ఎస్కే ఆసుపత్రి మాత్రం పేదవారికి ఉచిత వైద్య సేవలు, వైద్యట ఖర్చుల్లో మినహాయింపు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. అంతేగాకుండా ఎస్ఎస్కే ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.



నియోజకవర్గంలో విస్తృత పర్యటన....

డాక్టర్ బొల్లపల్లి కృష్ణ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తనదైన శైలిలో తన కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, రఘునాథపల్లి, చిలుపూరు, ధర్మసాగర్, వేలేరు తదితర మండలాల్లో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తన కార్యకలాపాలు విస్తృతపరచి రానున్న ఎన్నికల నాటికి రంగం సిద్ధం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సాధించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో, ఇంత కాలం ఒకరిద్దరు నాయకుల తీరు పట్ల పార్టీకి దూరంగా ఉన్న నాయకులను, సీనియర్లను గౌరవిస్తూ వారితో కలిసి డాక్టర్‌కృష్ణ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపైకాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా ఒక ఏజెండాతో ముందుకు వెళ్తున్న డాక్టర్ బొల్లపల్లి కృష్ణకు పార్టీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయని అంటున్నారు.



ప్రజా సేవకుడిగా... కాంగ్రెస్ అధికారమే పరమావధిగా...

స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో ఇంతకాలం పార్టీకి స్థానిక నాయకుడు లేక కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. నియోజకవర్గానికి స్థానిక బలమైన నాయకుడు లేక, పార్టీని భుజాలపై వేసుకుని మోసే గుర్తింపు నాయకుడు లేకపోవడంతో... ఇటీవల డాక్టర్ కృష్ణ పార్టీలో చేరడంతో కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నెలకొంది. అనతి కాలంలోనే నియోజక వర్గంలో మంచి పేరు తెచ్చుకునే డాక్టర్ కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల నాయకులు స్వాగతం పలుకుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి.... తాను డాక్టర్‌గా జిల్లా, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం జరుగుతుందని సామాజిక బాధ్యతతో నిరుపేదలకు సేవ చేయాలని లక్ష్యంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తపనతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని డాక్టర్ కృష్ణ అన్నారు. తాను పార్టీకి నాయకుల, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డాక్టర్ బొల్లపల్లి కృష్ణ చేస్తున్న కృషిని రేవంత్ రెడ్డి కూడా మెచ్చుకున్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికున్ని కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.



హత్ సే హత్ జోడో యాత్రతో తనదైన మార్క్...

ప్రజాసేవ చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన డా. క్రిష్ణ. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హత్ సే హత్ యాత్ర, సీఎల్పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్, స్ఫూర్తితో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జోడో యాత్రకు శ్రీకారం చుట్టారు. ప్రజా క్షేత్రంలో ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ, ప్రజల సమస్యలను, ఆపదలో ఉన్న వారిని పలకరిస్తూ అధికార పార్టీ నిర్లక్ష్య ధోరణి ఎండగడుతూ.... వంద పడకల ఆసుపత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత శ్రేణి ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులు లేకపోవడంతో తన కృషిగా ప్రశ్నిస్తేనే స్పందించిన సర్కారు పూర్తి వైద్యులను నియమించారు.



కడియం టిక్కెట్‌ను వ్యతిరేకించడం సరైంది కాదు

జన పోరాట సమితి అధ్యక్షుడు బొడ్డు భరత్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కడియం టిక్కెటును వ్యతిరేకించడం సరైంది కాదని జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ అనుభవం ఉన్న మంద కృష్ణ మాదిగ కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ వ్యతిరేకించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ ఉప కులాల మధ్యరగులుతున్న ఉద్రిక్త పరిస్థితులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉమ్మడి రిజర్వేషన్ ఆధారంగా కడియం శ్రీహరికి అధిష్టానం టికెట్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కష్ణ మాదిగ, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు మైస ఉపేందర్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కొట్టే పద్మయ్య వ్యతిరేకించడం ఏంటని, కడియం శ్రీహరికి టికెట్ ఇవ్వడంపై స్వంత పార్టీ అధిష్టాన నిర్ణయమని, ఏనాయకులైనా మాదిగ, ఉపకులాల మధ్య చిచ్చు పెట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జన పోరాట సమితి నాయకులు తంగళ్ళపల్లి భాస్కర్, సింగపురం శ్రీను, నక్క ప్రవీణ్, బొడ్డు సునీల్, వెల్దండి సుధాకర్, బొడ్డు భగత్, తదితరులు పాల్గొన్నారు.

మొదటిసారి పోటీ పడుతున్న 'బడే నాగజ్యోతి '

బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ అభ్యర్థిగా బడే నాగజ్యోతి ఖరారు



నవతెలంగాణ -ములుగు

బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ అభ్యర్థిగా ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి పేరును సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఖరారుచేశారు.బడే నాగజ్యోతి మొదటిసారి పోటీ ములుగు నియోజకవర్గంలో నుంచి నిలుస్తున్నారు.నాగజ్యోతికి కుటుంబానికి రాజకీయ ప్రస్థానం లేనప్పటికీ తండ్రి మావోయిస్టు నేత బడే ప్రభాకర్ రావు కూతురుగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాగజ్యోతిని టిఆర్ఎస్ అధిష్టానం గుర్తించి టికెట్ ఖరారు చేసినందుకు నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణుల్లో



ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్జన్మనిచ్చారు



ఆనందో[illegible]ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్జన్మనిచ్చారని, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా నా పేరు ప్రకటించిన సీఎం కెసీఆర్ కు రుణపడి ఉంటా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. బడే నాగ జ్యోతి నవతెలంగాణతో మాట్లాడుతూ ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వా యి మండలంలో గల ఓ మారుమూల పల్లె కాల్వపల్లి గ్రామంలో బడే నాగేశ్వర్ రావు అలియాస్ ప్రభాకర్ అన్న - రాజేశ్వరిలకు జన్మించిన తనకు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన సీఎం కేసీఆర్ కు పాదాభివందనాలు తెలిపారు.ఇంత చిన్న వయస్సులో నాపై నమ్మకంతో ఓ బహత్తరమైన బాధ్యతను నా తండ్రి సమా నులైన సీఎం కెసీఆర్ తన భుజ స్కందాలపై పెట్టారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అండతో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు అలుపెరుగని కృషి చేస్తూ ఎమ్మెల్యేగా ఎన్నికై సీఎం కేసీఆర్‌కు గెలుపును కాను కగా అంది స్తానని ఆనంద బాష్పాలు రాల్చుతూ గద్గద స్వరంతో తెలిపారు. తన నియమకానికి సహకరించిన ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌కు, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మన్త్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, గిరిజన స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌కు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్‌కు ములుగు నియోజకవర్గం పార్టీ ప్రజాప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



బడే నాగజ్యోతి


పుట్టిన తేదీ : 5 జనవరి 1994
చదువు : ఎంఎస్సీ బాట్నీ, బిఈడి
తండ్రి : బడే నాగేశ్వర్ రావు అలియాస్ ప్రభాకర్ అన్న (మావోస్ నేత)
తల్లి : రాజేశ్వరి అలియాస్ నిర్మలక్క
సర్పంచ్‌గా (స్వతంత్ర అభ్యర్థిగా) తాడువాయి మండలం కాల్వపల్లి -2019(మొత్తం 779 పోలింగ్ కాగా 736 ఓట్లు నాగజ్యోతికి పోల్ అయినవి)
జెడ్పీటీసి : తాడ్వాయి (తెరాస)
2019(జడ్పీ వైస్ చైర్మన్ ములుగు) మెజారిటీ 326 ఓట్లు
భర్త : ఎట్టి జెగదీష్
పెళ్లి : 16 మే 2020
కుమారుడు : గహన్ శివన్ దవన్
పుట్టిన గ్రామం : కాల్వపల్లి
పాఠశాల విద్య :1నుంచి 4 వరకు యుపిఎస్ కాల్వపల్లి, 5 నుంచి 8 వరకు తాడ్వాయి,9 నుంచి 10 వరకు చైతన్య హైస్కూల్ హన్మకొండ
ఇంటర్ విద్య : ఏటూరు నాగారం (ఏపిటిడబ్ల్యూఅర్ఎస్)
గ్రాడ్యుయేషన్ : పిజి... పింగిలి కళాశాల వడ్డేపల్లి
బీఈడీ : ప్రభుత్వ కళాశాల టీచర్స్ ఎడ్యుకేషన్, లస్కర్ బజార్ హనుమకొండ.

సమస్యల వలయంలో దళిత, గిరిజనవాడలు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వాజేడు

మొరుమూరు పంచాయతీ లో పంచాయతీ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఆదివాసీ, దళిత గూడెలలో సమస్యలు అధికారులకు ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదు. వీధి లైట్లు లేక చీకటి పడితే అంధకారంలో భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నామని, తమ గ్రామం లో వీధి లైట్లు, అంతర్గత రోడ్లు, మంచి నీటి సమస్య, పారిశుద్యం, తదితర సమస్య లతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ అధికారిని, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్న పట్టించు కోవడం లేదని వాజేడు మండలం మొరుమూరు పంచాయతీలోని దళిత కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వర్షాలకు వున్న అంతర్గత రోడ్లు అన్నీ కొట్టుకు పోయాయి. అన్నీ గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. మా





సమస్యలు పరిష్కరించాలి

: బొంతల పెంటమ్మ



మా గ్రామ సమస్య లపై అధికారులకు పట్టింపు లేదు.ఎన్ని సార్లు అడిగిన మాపై కసురుకోవడం తప్ప పరిష్కారం చూపట్లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలి.

సీసీ రోడ్లు నిర్మించాలి

: పుల్లూరి సమ్మక్క



పంచాయతీకీ పన్నులు మేము కూడా చెల్లిస్తున్నాం, మా గ్రామాల్లో కూడా సీసీ రోడ్లు నిర్మించాలి.

గ్రామాల్లో మాత్రం అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. ఇంటి పన్నులు మాత్రం ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని పాలకులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో పారిశుధ్య పనులు నిలిచిపోయినప్పటి నుండి నేటి వరకు గ్రామంలో ఒక్క రోజు కూడా బ్లీచింగ్ చల్లిన పరిస్థితి లేదని, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామం పంచాయతీ పరిధిలో లేనట్లు వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ గ్రామంపై దృష్టి సారించి సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడం సిగ్గుచేటు

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,
ములుగు మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు సాదు రఘు

నవతెలంగాణ- ములుగు

ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ములుగు మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు సాదు రఘు అన్నారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం తమకు 20 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలనీ, 5 శాతం ఉన్నా రెడ్డిలకు 40 సీట్లు



0.5 శాతం ఉన్న వెలమలకి 11 సీట్లు 1 శాతం ఉన్న కమ్మ కులానికి 5 ఎమ్మెల్యే స్థానాలు ఎలా కేటాయిస్తారనీ ప్రశ్నించారు.60 శాతం ఉన్న బీసీలకు 22 స్థానాలు ఎలా కేటాయిస్తారనీ,60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం ఏమిటనీ అన్నారు. సామాజిక న్యాయం ఎక్కడ ఉందనీ,బీసీ బందులో కూడా ముదిరాజులకు ఇవ్వలేదనీ, ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏగా మార్చడానికి సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన కూడా ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం జీవో ఇవ్వలేదనీ, ముదిరా జులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలనీ, అది ఇప్పటివరకు కలగానే మిగిలిందనీ, తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఇచ్చేటువంటి భీమా ఐదు లక్షల రూపా యలు 2017 నుండి నేటి వరకు ఇన్సూరెన్స్ డబ్బులు రాలేదనీ అన్నారు.ఇటీవల టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 మంది ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి ఒకటి కూడా ఎమ్మెల్యే టికెట్ కేటాయించ కపోవడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలు మోసిన ముదిరాజ్ కులస్తులకు టికెట్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ కోసం తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ అని ముదిరాజ్ కులస్తుల ఓట్లతో రెండుసార్లు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. 119 నియోజకవర్గాల్లో ముదిరాజులు 20 నియోజకవర్గాల్లో మా ఓట్లు వేసుకుంటే గెలుస్తామని, ఇంకో 40 స్థానాల్లో ఒకటి రెండు కులాలను కలుపుకుంటే 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు డిసైడ్ చేస్తామని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో కూడా 30 వేల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు, మా కులానికి చేసినఅన్యాయాన్ని తట్టుకోలేకపోతున్నామని ఓట్లు మావి సీట్లు మీ వా అని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ముదిరాజుల ఐక్యంగా ఉండి ముదిరాజ్ జాతికి తోడ్పడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని దానికి రోజులు దగ్గర్లో ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించాలి : ఐద్వా

నవతెలంగాణ-గోవిందరావుపేట

నిత్యం మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించాలని ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారా లను నిరసిస్తూ 50మందికి పైగా మహిళలు ర్యాలీలో పాల్గొని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఐద్వా ములుగు జిల్లా కార్యదర్శి కారం రజిత మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి మూడు తరాలు దాటినా, మహిళల తలరా తలు ఏ మాత్రం మారలేదన్నారు. స్త్రీలు ఇంకా ఏదో ఒకచోట ఏదో ఒక రూపంలో అసమానతలు, అవ మానాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. మే 4వ తేదీన మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు గిరిజన మహిళలను వందలాది ప్రజల ముం దు పోలీస్ వారి కళ్ళముందు నడివీధిలో నగ్నంగా ఊరేగించారనానరు. మహిళకు సంబంధించిన కుటుంబాల్ని హత్య చేశారన్నారు. ఈ సంఘటన మరువక ముందే ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజే రాష్ట్ర రాజధాని నడి వీధిలో హైదరాబాద్ పోలీసులు ఓ గిరిజన మహిళను అకారణంగా అరెస్టు చేసి చిత్రహింస కు పాల్పడ్డట్టు చెప్పారు. ఇలాంటి ఘటనపై మన ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయన్నారు. గిరిజన మహిళలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తూ, దోషులను కఠినంగా శిక్షించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల ఐద్వా మండల అధ్యక్షురాలు జిమ్మ జ్యోతి కవిత ఎస్ రాజేశ్వరి స్వరూప స్రవంతి సీత హైమావతి పద్మ కళమ్మ ఈశ్వరమ్మ ఈశ్వరి ప్రమీల సంజన అచ్చమ్మ కైక రాజ్యం తదితర మహిళా సంఘాల నాయకులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి టి.ఆదిరెడ్డి పాల్గొన్నారు.



ప్రతి పేదవాడి నైతిక అభివృద్ధే దేశ, రాష్ట్ర అభివృద్ధి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ-ములుగు

అభివృద్ధి అంటే అద్దాల మేడలు రంగు రంగుల గోడలు కాదని, ప్రతి పేదవాడి నైతిక అభివద్దే దేశ, రాష్ట్ర అభివృద్ధి అని, పక్క జిల్లా లో జరిగిన అభివద్ధి కంటే జిల్లాలో కొత్తగా జరిగిన అభివద్ధి ఏమి జరిగిందో మంత్రులు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ధనిక రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిం దన్నారు. రాష్ట్రం దొరల కబంధ హస్తాల్లో చిక్కుకుపోయిందని అన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాల వల్ల గద్దెనెక్కిన కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. గిరిజన, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఏమైందని ప్రశ్నించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢీల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అన్నట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ నిత్యావసర సరుకుల ధరలు, చమురు ధరలు పెంచి సామాన్యుడిపై ఆర్థిక భారం మోపుతోందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసింది కేంద్ర ప్రభుత్వమని, ప్రభుత్వ కార్యాలయాలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళా రిజర్వేషన్ ఏమైందని, విద్యార్థుల ఫీజు రీ - ఇంబార్సుమెంట్ ఏమైందని ప్రశ్నించారు. గిరిజన యూనివర్సిటీ ప్రకటించి పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు యూనివర్సిటీ తరగతులు ఎందుకు ప్రారంభించలేదన్నారు. బస్ డిపో ఎందుకు ఇవ్వలేకపోయారు అని ఎద్దేవా చేశారు. తాను ప్రజా క్షేత్రంలో పని చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించు కున్నానన్నారు. ఓట్ల కోసం రాజకీయం చేసే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టీ దేశాన్ని అభివద్ధి వైపు నడిపించిందని, ఎన్నో ఆర్థిక ప్రణాలికలు, పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. బ్యాంకులను జాతీయం చేసి రూపాయి విలువను పెంచి దేశాన్ని ప్రపంచ దేశాలకు పోటీకి తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఇలా అనేక రంగాల్లో అభివృద్ధి తీసుకొచ్చిందన్నారు. ఇటీవల వర్షాలు పడి వరదలు వచ్చి పంటలు కొట్టుకుపోతే నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను అరిగోసపెడుతున్న పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. నేడు ఎన్నికలు దగ్గరకు రాగానే ప్రజల దగ్గరికి వచ్చి దొంగ రాజకీయాలు చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేసిన అధికార పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, చిటమట రఘు, ఎండీ అఫ్సర్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ

కనీస సదుపాయాలు దక్కని వారి హక్కుల కోసం పోరాటం
వారిని చైతన్యవంతం చేయడమే మా బాధ్యత....
సుమారు 400 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-వాజేడు

సమాజంలో అనగ దొక్కబడిన మహిళలు, చదువులో వెనుక బడిన పిల్లలు, యువత, కనీస సదుపాయాలు దక్కని పేద ప్రజలకు వారి హక్కులను తెలియపరుస్తూ, వారిని చైతన్య వంతులను చేస్తూ సమాజంలో ముందుకు తీసుకు వెళ్లడమే కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ముఖ్య ఉద్దేశ్యం అని సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్ధు రాజ్ తెలిపారు. ఏజెన్సీ ప్రాంత లోని వాజేడు వెంకటాపురం మండలలో పేద ప్రజల శ్రేయస్సు కోసం విద్య, వైద్యం, ఉపాధి కల్పన రంగాలలో కషి చేస్తూ ఏజెన్సీ మండలాల్లో సేవాదక్పధం ముందుకు సాగుతున్నామన్నారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ గత 18సంవత్సరాలనుండి రెండు మండలాలలో ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు లూర్ధు రాజ్ వెల్లడించారు.







సంస్థ చేపట్టే కార్యక్రమాలు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచార కార్యక్రమాలు చేపట్టడం. మహిళల చేత స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికీ బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించి వారి అభివద్ధికి, తోడ్పాటుకు కషి చేయడం. అటవీ గ్రామాల్లో విద్యకు దూరమైన (డ్రాపౌట్) విద్యార్థులకు విద్యనందించేదుకు డ్రాపౌట్ స్కూల్ ఏర్పాటు చేసి ఏజెన్సీలో వేలాది మందికీ స్కూల్ విద్య నుండి ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందించెందుకు ఎనలేని కషి చేసింది. బాలకర్మిక నిర్ములన కోసం విధిగా గ్రామాల్లో అవగాహనా కల్పించడం. బడి ఈడూ పిల్లలు బడిలో వుండాలని అవగాహన కల్పించడం. బాల్య వివాహాలు అరికట్టెందుకు ఐసీడిఎస్, ఐసీపీస్, వారి తో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు, చిల్డ్రన్ పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రెండు మండలలో నిరుద్యోగులకు ప్రభుత్వ సహకారంతో శిక్షణలు ఇప్పిస్తూ ప్రభుత్వ ప్రయివేట్ ఉద్యోగాల కల్పనకు కషి చేస్తోంది.

ఉపాధి, చిల్డ్రన్ పార్లమెంట్..

కాఫెడ్ సంస్థలో రెండు మండలాలకు సంబంధించి 15మంది దళిత గిరిజన నిరుద్యోగులకు సంస్థ లో ఉద్యోగ అవకాశాలు కల్పించింది. బాల్య దశలోనే పిల్లలకు వారి హక్కులు గురించి, రాజకీయ నాయకత్వాన్ని నేర్పించడం, పార్లమెంట్, శాసన సభల ద్వారా పరిపాలన అందించే విధానాన్ని,పాఠశాలలోని పిల్లలను చిల్డ్రన్ పార్లమెంట్ ద్వారా ఎన్నుకొని వారికి శాఖల వారిగా పరిపాలన విధానం పై అవగాహన కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశ్యం.

వారిని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం



సమాజంలో అనగ దొక్కబడిన మహిళలు, చదువులో వెనుక బడిన పిల్లలు, యువత, కనీస సదుపాయాలు దక్కని పేద ప్రజలకు వారి హక్కులను తెలియపరుస్తూ, వారిని చైతన్య వంతులను చేస్తూ సమాజంలో ముందుకు తీసుకు వెళ్లడమే కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ముఖ్య ఉద్దేశ్యం.

– లూర్ధ్ రాజ్, సంస్థ డైరెక్టర్

వరద బాధితులకు సేవలందించాం



వాజేడు వెంకటాపురం మండలాలోని వరద బాధితులకు, నిరుపేదలకు సుమారు 400 వందల కుటుంబాలకు కాఫెడ్ స్వచ్ఛంద భారీస్థాయిలో బియ్యం, వంట పాత్రలు, దుప్పట్లు, నిత్యావసర వస్తులు, కూరగాయలు పంపిణీ చేసాం.

–గొంది కామేశ్వరావు, కో ఆర్డినేటర్, కాఫెడ్ సంస్థ





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారిని కలిసిన జిల్లా ఇంచార్జ్ రవాణాశాఖ అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ – ములుగు


జిల్లా రవాణా కార్యాలయంలో పనిచేస్తున్న మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) బరగడి శ్రీనివాస్, ములుగు జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవాణా శాఖకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రిజిస్ట్రేషన్లు, శాఖ పరంగా చేయవలసిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

సందర్శకులను ఆకట్టుకుంటున్న 'ములుగు పర్యాటకం'

గోవిందారాపేట మండలంలో లకన్నవరం సరస్సుకు విశేష ఆదరణ







నవతెలంగాణ-గోవిందరావుపేట

వరంగల్ నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోవిందరావుపేట మండలం లో ఉన్న లక్నవరం సరస్సు ఒక ప్రసిద్ధ పిక్నిక్ ప్రదేశం. మూడు ఇరుకైన లోయలను మూసివే యడం ద్వారా ఈ సరస్సు ఏర్పడింది. ఈ సర స్సును 13 వ శతాబ్దం లో కాకతీయ రాజవం శస్తులు నిర్మించారు. ఈ ప్రాంతం మొత్తం పచ్చని పంటలు ఆహ్లాదకరమైన నీటి వనరు లతో సమద్ధిగా ఉంటుంది. ఇక సస్పెన్షన్ వంతెన అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. అధి కారులు బోట్ రైడింగ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఈ సరస్సు తెలంగాణలో అద్భు తమైన పర్యాటక ప్రదేశంగా పిలుస్తున్నారు. సెలవుదినాల్లో పర్యాకపరంగా ఉత్తమమైన ప్రదేశం లక్నవరం అని చెప్పొచ్చు. పర్యాటకు లకు అనుగునంగా పడవలు కూడా అందు బాటులో ఉన్నాయి. పర్యాటకులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా వసతి సౌకర్యాలు ఉండడం విశేషం. దీంతో ములుగు జిల్లాలో లక్నవరం సరస్సు చాలా ప్రసిద్ధ పర్యాటక ప్రదేశంగా పేరుపొందింది. అలాగే జిల్లాలో రామప్ప ఆలయం, రామప్ప సరస్సు కూడా పర్యాటకులను ఆకట్టుకుంటోంది. జంపన్న వాగు, దయ్యాలవాగులు కూడా విశేష ఆదరణ పొందాయి. ఇక బొగతా జలపాతం రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జలపాతంగా పేరుపొందింది. మొత్తంగా బొగత జలపాతం తెలంగాణ నయాగారాగా పేరు ప్రఖ్యాతలు పొందింది. సాధరణ రోజుల్లోనే కాకుండా సెలవు దినాల్లోనూ సందర్శకులు బారీగా తరలి వస్తుంటారు. ట్రెక్కింగ్ పట్ల ఆసక్తి ఉన్నవారు ఈ జలపాతాన్ని తప్ప సందర్శిస్తారు. అలాగే తాడ్వాయి అటవీ గుడిసెలను అటవీ శాఖ నిర్వహిసోతంది. తాము ప్రాథమిక వసతి ప్రాథమిక సౌకర్యాలను నామమాత్రపు ఖర్చుతో అందిస్తున్నారు.

ములుగు జిల్లా పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగాజ్యోతి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగాజ్యోతి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ అధ్యక్షులు రేగా కాంతారావు, వారి సతీమణి సుధారాణి మంగళవారం తొలిసారి క్యాంపు కార్యాలయానికి బడే నాగజ్యోతి దంపతులు హాజరు కాగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ములుగు జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. గతంలో చేయని విధంగా సీఎం కేసీఆర్ కృషితో ములుగు జిల్లాలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.



ఆయిల్‌పామ్ పంటలను అధికారుల పరిశీలన

జిల్లా వ్యవసాయ అధికారి,ఉద్యానవన, సెరికల్చర్ అధికారి కెప గౌస్ హైదర్

నవతెలంగాణ -ములుగు



జిల్లా వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్ అధికారి కెప గౌస్ హైదర్ జిల్లాలోని చల్వాయి గ్రామంలో కంకణాల కనకయ్య ఆయిల్ పామ్ తోట, డ్రిప్ యూనిట్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. అంతర పంటగా వివిధ రకాల కూరగాయలు బెండ, వంగ, క్యాప్సికమ్, క్యాబేజ్, కాలిఫ్లవర్, టమాటా పంట సాగు చేయాలని సూచించారు. కొబ్బరి మొక్కలను బోర్డర్ ప్లాంటేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, ఉద్యాన అధికారులు కల్యాణి, వేణు మాధవ్, మండల వ్యవసాయ అధికారి జితేందర్, ఉద్యన విస్తరణ అధికారి రమేశ్, మైక్రో ఇరిటేషన్ ఇంజినీర్ వినోద్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు సందీప్, నరేష్ పాల్గొన్నారు

అంగన్‌వాడీ టీచర్లకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని పంభాపూర్ సెక్టార్ పరిధిలో కాటాపూర్ అంగన్వాడి టీచర్లు బీఎల్‌వో డ్యూటీలో బెస్ట్ అంగన్వాడి టీచర్, పోషణ అభియాన్‌లో బెస్ట్ అంగన్వాడి టీచర్‌లుగా గత కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా ఇందారపు నిర్మల, బొద్దులూరి సరిత అవార్డులు అందుకున్నారు. మంగళవారం సీనియర్ అంగన్వాడి టీచర్, జిల్లా నాయకురాలు కురెందుల సమ్మక్క ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.



గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-ఖానాపురం

మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారముగా మండలంలోని నాజీ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం యువ నాయకులు మోహన్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతుందని, గతంలో లేని గృహ లక్ష్మి, వివిధ పథకాలను ఎన్నికల సమయంలో అమలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తూ,ప్రజలను మభ్య పెడుతుందన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు సభావట్ సురేష్, భూక్య అనిల్, గూగులోత్ సిరి, తదితరులు పాల్గొన్నారు.

భారత కీర్తిపతాకం ఎగరాలి : కేయూవీసీ

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో భారత కీర్తి పతాక ఎగరాలి అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణం లో క్రీడా కార్యదర్శిని ఆచార్య టి సవితా జ్యోత్స్న అధ్యక్షతన "మేజర్ ధ్యాన్ చంద్ జయంతి" సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో ముఖ్య అతిధిగా విచేసి ప్రసంగించారు, యువత చదువుల తో పాటు క్రీడల పై కుడా శ్రద్ధ వహించాలని, కళాశాల స్థాయి లో నుంచి ఆసక్తి కనబరచాలని, తద్వారా శారీరక ఆరోగ్యం తో పాటు ఒక క్రమశిక్షణ అలవడుతుంది అని అయన అన్నారు, అత్యంత యువ జనాభా ఉన్న మనదేశం లో క్రీడలను ప్రోత్సహించే దీశగా అడుగులు వేయాలి అన్నారు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకి మెరుగైన వైద్యం అందాలి

ఎంజీఎంను తనిఖీ చేసి ఆదేశాలు జారీచేసిన కలెక్టర్



నవతెలంగాణ-మట్టెవాడ

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నీ వసతులను ప్రభుత్వం కల్పించిందని రోగులకు మెరుగైన వైద్యం అందాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వరంగల్ ఎంజీఎం వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినరూ ముందుగా ఔట్ పేషంట్ల విభాగం వద్దకు వెళ్లిన ఆమె రోగుల రద్దీ ని చూసి రోగులకు ఇబ్బంది కలగకుండా రద్దీకి తగ్గట్టుగా కొత్త మరికొన్ని ఓపి లను ఏర్పాటు చేయమని ఎంజీఎం సూపర్ ఇండెంట్ వి చంద్రశేఖర్ నీ ఆదేశించారు. రోగులు గందరగోళం పడకుండా ఉండేలా బయట పోగులు వచ్చేలా చూపిచ్చుకున్న రోగులు బయటికి వెళ్లేలా అవగాహన కల్పించే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఓపిలో చూపించుకున్నాక రోగులకు సత్వర రోగనిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్ లను ఒపిలోనే నిర్వహించే విధంగా చూడాలన్నారు. ఫార్మసీ ఇతర సేవలకు గాను ఓపిలో ఉండే రద్దీని తట్టుకోవడానికి తగు చర్యలు తీసుకోవలని తెలిపారు. పార్కింగ్ సమస్యను అధిగమించడానికి తగు చర్యల గురించి చర్చించిన ఆమె హాస్పిటల్ కి వచ్చే రోగులకు, వారి అటెండర్ లకు, డాక్టర్ లకి ఇబ్బంది రాకుండా ఏ ఏ ప్రదేశాలను పార్కింగ్ కు ఉపయోగించాలో దిశా నిర్దేశం చేసారు. డాక్టర్ల వాహనలకు సపరేట్ గా పార్కింగ్ ఉండాలన్నారు. పార్కింగ్ పైన పూర్తిగా ఒక మ్యాప్ ను ఇవ్వాలిసిందిగా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది తప్పని సరిగా యూనిఫాం వేసుకొనే విధంగా చూడాలని.. పది రోజులలో కొత్త యూనిఫాం తో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఎంజీఎం లోని ప్రతివార్డ్‌లో శానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలనీ ప్రభుత్వం ఆస్పత్రిలో అన్ని వసతులు సమకూర్చిందని రోగులకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత ఆసుపత్రిలో పనిచేసే ప్రతి సిబ్బంది పైన ఉన్నదనే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు రోగులకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎంజీఎం ఆసుపత్రిలో సిబ్బంది నడుచుకోవాలని ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తనను సంప్రదించాలని సూచించారు.అనంతరం వరంగల్ ఎంజీఎం ఆవరణలో ఉన్న నర్సింగ్ కాలేజీ, హాస్టల్ను సందర్శించిన ఆమె విద్యార్థుల తో మాట్లాడి హాస్టల్ లో ఉన్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రం గా పెట్టుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా, జి డబ్ల్యు ఎం సి చీఫ్ ఇంజినీర్ కష్టారావు, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి డిప్యూటీ ఇంజనీర్ రాజశేఖర్, ఎంజీఎం ఆస్పత్రి వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సిట్టింగ్ ఎమ్మెల్యేల సుడిగాలి పర్యటనలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థులు సుడిగాలి పర్యటనలు చేస్తూ పెండింగ్ పనులను పూర్తిచేయడంపై దృష్టి సారించారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీతో నిత్యం ప్రజల మధ్య లబ్దిదారులతో మమేకమవుతూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సామాజిక వర్గాలవారీగా పెండింగ్ పనులను పూర్తిచేయడానికి సమావేశాలను నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమ కార్యక్ర మాలను ప్రచారం చేస్తూ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరుతున్నారు. ఇదేక్రమంలో కాంగ్రె స్, బీజేపీలపై తీవ్ర విమర్శలకు దిగుతూ పార్టీ శ్రేణు లను సమాయత్తం చేస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్య ర్థు లు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. జిల్లాలో ఇప్పటికే జనగామ మినహా అన్ని నియోజక వర్గాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయా నియోజకవర్గాల్లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించడం, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి భారీ కార్యక్రమాలను నిర్వహించి లబ్దిదారులకు పంపిణీ చేయడం ముమ్మరం చేశారు. సామాజిక వర్గాల వారీగా సమావేశాలను సైతం ఏర్పాటు చేసి అందరినీ కూడగడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మినహా అన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే పార్టీ టికెట్‌ను ఖరారు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరును ప్రకటించడంతో ఆయన భారీర్యాలీతో నియోజకవర్గంలో ఎంట్రీ ఇచ్చారు. భారీ ర్యాలీ ద్వారా బలప్రదర్శన చేశారనడం సమంజసంగా వుంటుంది. గ్రామస్థాయి నేతలతో ఆ యన తరుచూ మంతనాలు జరుపుతూ ప్రచారాన్ని ముమ్మరం చేయడంలో నిమగ్నమయ్యారు. భూపాల పల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అభ్యర్థి త్వం ఖరారు కాక ముందే ఆయన సతీమణి వరంగల్ రూరల్ జడ్పీచైర్‌పర్సన్, భూపాలపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, వారి కుమారుడు నియో జకవర్గంలో ప్రతి గ్రామాన్ని చుట్టు ముట్టారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలే కాకుండా చేసిన అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందే ప్రచారా నికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం విడిచి బయ టకు రాకుండా అత్యంత జాగ్రత్తతో ప్రచారాన్ని ము మ్మరం చేశారు. పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంక్షేమ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నారు.

అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం తాలూకు చెక్కుల పంపిణీ, సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రచారాన్ని తీవ్రస్థాయిలో నిర్వహిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నిత్యం కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మధ్యే వుంటున్నారు. తాజాగా పశ్చిమ బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని సైతం నిర్వహించారు. పెండింగ్‌లో వున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయించి ప్రారంభో త్సవాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని కాళోజీ కళాక్షేత్రం పూర్తిచేయడానికి నిరంతరం సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంక్షేమ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ, బిసి కులవృత్తుల వారికి రూ.1 లక్ష గ్రాంటుకు సంబంధించి చెక్కుల పంపిణీ చేస్తున్నారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేశారు. మంత్రి దయాకర్‌రావు సతీమణి ఉషా దయాకర్‌రావు సామాజిక సేవా కార్యక్రమాలను వేగవంతం చేసి నేరుగా ప్రజలతో మమేకమవుతున్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరూరి రమేష్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్‌లలో ఇప్పటికే కార్యకర్తల సమావేశాలను పూర్తి చేశారు. మండలాల్లో వివిధ గ్రామస్థాయిల్లోనూ పార్టీ కార్యక్రమాలు ఒకవైపు, ప్రభుత్వ కార్యక్రమాలను మరోవైపు వేగవంతం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులకు సంబంధించిన పలు పథకాలను నియోజకవర్గానికి మంజూరు చేయించుకొని రైతుబంధుగా పేరొందారు. వడగండ్ల వర్షాలకు సంబంధించి బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి తీవ్రంగా కృషి చేసి సఫలీకృతులయ్యారు. బాధిత రైతులకు చెక్కుల పంపిణీతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేశారు.

పలువురు అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11 నియోజకవర్గాలకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. జనగామ నియోజకవర్గ అభ్యర్థిత్వం మాత్రమే ప్రకటించలేదు. ఇదిలావుంటే సీఎం తాజాగా మళ్లీ సర్వేచేయిస్తున్నట్లు లీకవడంతో పార్టీ అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. వరంగల్ తూర్పు, మహబూబాబాద్ ఎమ్మెల్యేల అనుచరుల్లో ఆందోళన నెలకొందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ రెండు నియోజకవర్గాలు మినహా కొత్తగా అభ్యర్థిని ప్రకటించిన ములుగు నియోజకవర్గంలో సైతం పార్టీ కార్యక్రమాలను సైతం ముమ్మరం చేయడం గమనార్హం. తూర్పు, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోనే సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఆందోళన వ్యక్తమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

మెట్ల బావి పునరుద్దరణకు చర్యలు

మెట్లబావి సందర్శనలో జిల్లా కలెక్టర్,మేయర్



నవతెలంగాణ-మట్టెవాడ

మెట్ల బావి పునరుద్దరణకు చర్యలు చేపట్టనున్నట్లు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళవారం బల్దియా పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లోని కాకతీయుల చారిత్రక నేపథ్యంగల మెట్ల బావిని మేయర్,కలెక్టర్,కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా లు హైదరాబాద్ కు చెందిన టెక్నికల్ ప్రతినిధులతో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ల బావి పునరుద్దరణకు చర్యలు చేపట్టుటకుగాను హైదరాబాద్ నుండి వచ్చిన సాంకేతిక బృంద సభ్యులతో కలిసి మెట్ల బావి ప్రాంతం లో కలియ తిరిగి సాంకేతికతో, సాంప్రదాయకమైన పద్దతిలో చేపట్టాల్సిన నవీకరణ చర్యలపై ఈ సందర్భంగా వారితో చర్చించామని అన్నారు. సాంకేతిక బృందం సూచనలు పరిగణనలోకి తీసుకొని పునరుద్దరణ కు వెంటనే ప్రతిపాదనలు సిద్ధంచేయాలని వారుఅధికారులను ఆదేశించారు. ముందుగా మెట్లబావిలో డి-సిల్టింగ్, అభివద్ధి ప్రక్రియను వెంటనే చేపట్టాలని మేయర్, కలెక్టర్‌లు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌దిడ్డి కుమార స్వామి, టెక్నికల్ టీం సభ్యులు కల్పన రమేష్, వెంకటేష్, వాత్సల్య, ఈఈ శ్రీనివాస్, డిఈ రవి కిరణ్, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఏఈ హబీబ్ పాల్గొన్నారు.

మైనర్ బాలిక ఆత్మహత్య

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని కోగిల్వాయికి చెందిన మైనర్ బాలిక 17 మంగళవారం బావిలోపడి ఆత్మహత్య చేసుకుంది. ఇదే బాలిక గత రెండేళ్ల క్రితం చెందిన యువకుడిని వివాహం చేసుకుంది అనంతరం యువకుడు అతని తల్లి దండ్రులు మేనత్త మామలు వేధిస్తుండగా తాళలేక ఆత్మహత్య చేసు కుంది. తన మైనర్ కుమార్తెను వేధించిన సదరు యువకుడు పెరుగు రాజు అతని తల్లిదండ్రులు కోమల , చేరాలు ,మేనత్త బుచ్చమ్మ మామ రాజులపై బాలిక తండ్రి ఫిర్యాదు చేయక పరకాల రూరల్ సీఐ మల్లేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలి



నవతెలంగాణ-హన్మకొండ

ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు వరంగల్ కార్పొరేషన్ లో కూడా రూ.19వేలు ఇవ్వాలని సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్ మున్సిపల్ సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం సీఐటీయూ, టీఎంఆర్పిఎస్ ఆధ్వ ర్యం లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ కు హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మెమోరాండం అందించారు. మున్సిపల్ కార్మికులకు ఖమ్మం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులకు ఇస్తున్నట్లుగా 19వేల కనీస వేతనం వరంగల్ హనుమకొండ నగర కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కూడా వెంటనే అమలు చేయాలని, మే1న పెంచిన వెయ్యిరూపాయలు వెంటనే ఏరియర్స్‌తో సహా రూ.3000 చెల్లించాలని, మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో కనీస వేతనం 21000 ఇస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మున్సిపల్ కార్మికుడు చనిపోయిన 20 రోజులలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, స్వచ్ఛ ఆటో కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులకు గుర్తించాలని, ఇతరమున్సిపల్ కార్మికులందరికీ అమలవుతున్న ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, డ్రైవర్లుగా పని చేస్తున్న పీహెచ్ వర్కర్స్ కి డ్రైవర్ జీతం అమలు చేయాలని, ఖమ్మం కరీంనగర్ కార్పొరేషన్లలో కౌన్సిల్స్ లో తీర్మానం చేసినట్లుగా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ లో కూడా తీర్మానం చేసి ఈ వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాఅధ్యక్షుడు టి.ఉప్పలయ్య, టి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, మున్సిపల్ జేఏసీ నాయకులు వేల్పుల ధర్మరాజు, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, వై.బాబు, నవనీత, టిఎం ఆర్పిఎస్ నాయకులు మున్నంగి రఘు, బొక్క ఏలియా, రాజారపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

డ్రైవర్ నిర్లక్ష్యంతో పాఠశాల బస్ కింద బాలుడు పడి మతి చెందిన సంఘటన భీమదేవరపల్లి మండలంలోని చంటయ్య పల్లె గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది ముల్కనూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన దండే బోయిన మమత శరత్ లకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శాన్విక్ గట్ల నర్సింగాపూర్ గుండవరం సత్యవతి శ్రీనివాసరావు మెమోరియల్ ప్రాథమిక పాఠశాల లో ఎల్కేజీ చదువుతున్నాడు మంగళవారం ఉదయం గ్రామానికి స్కూల్ బస్సు రాగా ఎల్కేజీ చదువుతున్న పెద్ద కుమారుడిని బస్సు ఎక్కించడానికి తల్లి మమత వెళుతుండగా వెంట చిన్న కుమారుడు శివాన్స్ 2 1/2 సంవత్సరాలు వెంట వచ్చాడు పెద్ద కుమారుని బస్సు ఎక్కించి వెళుతుండగా డ్రైవర్ అజాగ్రత్తతో చిన్న కుమారుడు శివాన్సును బస్సు ఢీ కొట్టి వెళ్ళింది బలమైన గాయాలతో శివాన్స్ అక్కడికక్కడే మతి చెందాడు డ్రైవర్ అజాగ్రత్త వల్లే తమ చిన్న కుమారుడు చనిపోయాడని తండ్రి శరత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ముల్కనూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు విషయం తెలుసుకున్న కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

నాగేంద్రస్వామికి శ్రావణమాస ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గీసుగొండ

ప్రసిద్ధి ప్రఖ్యాతలుగాంచిన ఊకల్ శ్రీనాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు శ్రావణమాసం సందర్భంగా స్వామివారిని మల్లెపూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మెట్టు కొండా లక్ష్మి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చేన్నూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాలలోని 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గల 18ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారని, రిజిస్టర్ రాయటం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం తదితర అన్నిరకాల పనులు చేస్తున్నారని అన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు, ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. ఇంత పని చేస్తున్న ఆశలకు కేవలం రూ.9,750పారితోషికం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఒక వైపు పని భారం పెరిగిందని, మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే పారితోషికం సరిపోక ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆశల పారితోషికాలను రూ.18,000 పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించివ్వాలని డిమాండ్ చేశారు. టీబి స్ప్యూటమ్ డబ్బాలను ఆశలతో మోపించే పనిని రద్దు చేయాలని, టీబీ లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇయబ్బందులను పరిష్కరించాలని, వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆశలకు పని భారం తగ్గించాలి, జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని అన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని తదితర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి లెప్రసీ, కంటి వెలుగు, టీబీ,సర్వేలా డబ్బులను రేపు ఆశ ల ఖాతాలో జమ చేపిస్తామని హామీ ఇచ్చారు. డిమాండ్స్‌ని మంత్రి తన్నీరు హరీష్‌రావు దష్టికి తీసుకెళ్లానని భరోసా ఇచ్చారు.తన పరిధిలోని సమస్యలన్నీ కూ డా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కంపెటి రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అడప సం తోష్, జిల్లా కమిటీ సభ్యులు ఆకుదరి రమేష్, ఆశ యూనియన్ కోశాధికారి హాయి రెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షురాలు రాధికా, జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వరి, జయప్రద, , జిల్లా లోని ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ఇల్లు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి





ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలి

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని,పారితోషికాల పద్ధతి రద్దు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, కల్పించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్ఓ అల్లం అప్పయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాకార్యదర్శి రత్నంరాజేందర్‌మాట్లాడుతూ పెండింగ్ టీబి డబ్బులు, లెప్రసీ సర్వే డబ్బులు, దోమతెరలు పంపిణీ చేసిన డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని అన్నారు. 32 రకాల రిజిస్టర్ లను ప్రభుత్వ ప్రింట్ చేసి ఇవ్వాలని అన్నారు. ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. ఆశ వర్కర్లు ఆర్ నీలాదేవి, మంజుల, సత్యవతి, కవిత, శిరీష, రజిత,ఆదిలక్ష్మి, సమ్మక్క, రాణి,సుమలత, జ్యోతి, రాజ్యలక్ష్మి, రాధా 100 మంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లు ముట్టడి

హన్మకొండ/ఎన్‌జీవోస్‌కాలనీ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లు ముట్టడిని చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు సిఐటియు నాయకులకు మధ్యన తోపులాట జరిగింది. సిఐటియు నాయకులను, ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కనీస వేతనాలు ఇవ్వాలని ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇళ్లు ముట్టడికి ముందు హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా మంత్రి ఇంటి వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశలకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేసిందని వారు విమర్శించారు. పారితోషికాలు కాకుండా కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలుగా ప్రజలకు గ్రామాలలో పట్టణాల్లో సేవ చేస్తున్న ప్రభుత్వం వారిని గుర్తించడం లేదని వారు విమర్శించారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొంది రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పని చేయడం బిపి షుగర్స్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తించి ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేసే ముఖ్యమైన పాత్ర పోషించే వారిపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని దుయ్యబట్టారు. పారితోషికం లేని అదనపు పనులను ఆశలతో చేయిస్తూ డబ్బులు చెల్లించడం లేదని టీబి స్పుటం డబ్బాలను ఆశలతో మోయించే పనిని రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

టీబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రతి1,000 మంది జనాభా కి ఒక ఆశా వర్కర్ ను నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్కు అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలలు బకాయికి డబ్బులు వెంటనే చెల్లించాలని 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని ఈ సందర్భంగా రాగుల రమేష్ బొట్లచక్రపాణి డిమాండ్ చేశారు. క్వాలిటీ తో కూడిన ఐదు పెండింగ్ యూనిఫారం లు వెంటనే ఇవ్వాలని ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అర్హులైన ఆశలను ఏఎన్ఎం లుగా తీసుకోవాలని హెల్త్ కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిఐటియు నాయకులు ఎన్ రజిత, కన్నూరి కల్పన, కే పద్మ, గొర్రె పుతిలి, ఎం జ్యోతి, ఎల్ సంధ్య, సిహెచ్ రాజేశ్వరి, సిహెచ్ శ్రీవాణి, ఎస్ రమ, యాకూబీ , బొక్క సునంద, రజినీ, ఎస్ పద్మ మాచర్ల రజిత, సుమలత లతో పాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.

కందులబండ ప్రభుత్వ భూమిని రక్షించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

శాంపేటలోని కందుల బండ ప్రభుత్వ భూ మిని రక్షించాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీ పేట మండలంలోని సర్వే నెంబర్ 579, 599 లో గల ప్రభుత్వ భూమిని కొం దరు భూకబ్జాదారులు ఆక్ర మించాలని చూస్తూ అం దు లో మట్టి పోయిస్తున్నా రు. ఆ భూమిని వెంటనే సర్వే చేయించి హద్దులు నిర్ణయించి భూకబ్జాదా రుల నుండి ఆ భూమిని ప్రభుత్వం రక్షించాలన్నారు. మంగళవారం కాజీపేట మండల కమిటీ తో కలిసి ఆర్డీవో, డీఆర్వోలకు ఉమ్మడిగా వినతి పత్రం సమ ర్పించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఇబ్బంది పడే ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూక బ్జాదారులు,ప్రజా ప్రతినిధులు అధికారుల అండదం డలతో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తు న్న చూసిచూడనట్లు ఉండడంచాలా దుర్మా ర్గమైన చర్యఅని, ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పం దించి న్యూశాయంపేట కందులబండ ప్రాంతం లోని ప్రభుత్వ భూమిని సర్వేచేయించి హద్దులునిర్ణయించి ఆ భూమినిరక్షించాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో రాబోవుకాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పో రాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాజీపేట మండల పార్టీ నాయకులు తొట్టి మల్లేశం. జంపాల రమేష్. ఓరుగంటి సాంబయ్య. బొచ్చు భాగ్యలక్ష్మి. గుగులోతు శిరీష. మానస. లలిత పాల్గొన్నారు.

కేంద్రంలో రాష్టంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

వరంగల్ పార్లమెంటు ఇంఛార్జి రవీంద్రా ఉత్తమ్‌రావు దాళ్వి



నవతెలంగాణ-వర్ధన్నపేట

అటు కేంద్రంలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వరంగల్ పార్లమెంటు ఇంఛార్జి రవీంద్రా ఉత్తమ్ రావు దాళ్వి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలో లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్‌పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంటు ఇంఛార్జి రవీంద్రా ఉత్తమ్ రావు దాళ్వి,పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ శోభారాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంఛార్జి దాల్వీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కుటుంబ పాలనకు చరమగీతం పాడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమములో వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు ,వర్ధన్నపేట నియోజక వర్గ కోఆర్డి నెటర్ నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి , మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, కెఆర్ నాగరాజు, నరుకుడు వెంకటయ్య , బక్క జాడ్సన్, బందెల రాజభద్రయ్య జన్ను పరంజ్యోతి, పెరుమండ్ల రామకష్ణ, యాకస్వామి, మహిళ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయుబ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో మంగళవారం సర్పంచ్ గటిక సుష్మమహేష్ ప్రభుత్వం ద్వారా మంజూరైన బిసిబంధు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తమ జీవనోపాధి కోసం వృత్తులవారీగా ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలను అమలు అందిస్తున్న ఘనత కేవలం సి ఎం కేసీఆర్ మాత్రమే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీడి గట్టయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి రవీందర్‌ను తన కార్యాలయంలో మంగళవారం గ్రేటర్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మామిండ్ల రాజు తన డివిజన్లో అనేక అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని వెంటనే పూర్తిచేయాలని కోరారు.

వానరాలు పట్టి అడవికి తరలింపు

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇండ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయని ఫిర్యాదులు వచ్చినందున మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 210 కోతులను పట్టుకు వెళ్లడం జరుగుతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్లో కోతుల బెడద అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ కార్పొరేటర్కు వినతులు అందించిన నేపథ్యంలో డివిజన్లో కోతుల కోసం పెట్టిన బోనులో పలు వానరాలు చిక్కుకున్నయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉర్సు కబ్రస్తాన్లో ఇటీవల నెల్లూరు జిల్లాకు చెందిన వారు ఏర్పాటు చేసిన బోనులో 210 కోతులు చిక్కుకున్నాయి అన్నారు డివిజన్లోని కొన్ని వాడలలో కోతుల బెడద వలన ఒంటరిగా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాయని గుంపులు గుంపులుగా కోతులు వచ్చి కొందని గాయపరిచిన సంఘటనలు ఉన్నాయన్నారు. కోతులకు ఆహారం లేక ఇండ్లలోకి వచ్చి తినుబండారాలను చేతిలో ఉన్న వస్తువులను లాక్కెళుతున్నాయి అన్నారు. వానరాలను బంధించి జి డబుల్ ఎంసీ అధికారుల సహాయంతో అడవికి తరలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న ,జవాన్లు సతీష్, ప్రశాంత్, దాసరి నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే చల్లా ను సన్మానించిన గ్రామీణ వైద్యులు

నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవ సారి చల్లా ధర్మారెడ్డికి టికెట్ అధికారికంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా నడికూడ మండల అధ్యక్షులు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నడికూడ మండల గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు హనుమకొండ లోని ఎమ్మెల్యే చల్లా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి- పియంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ఇంచార్జీ ఓరుగంటి రమేష్, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, ఉపాధ్యక్షుడు చేరాల శ్రీనివాస్, తౌటం రమేష్, కోశాధికారి మార్త సురేష్, ముఖ్య సలహాదారుడు కుసుమ శోభన్ బాబు, కార్యవర్గ సభ్యులు కుసుమ రతీష్, మాచబోయిన రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-నల్లబెల్లి

బట్టలు సరిగా పిండడం లేదని అత్త తిట్టడంతో కోడలు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మామిడిపల్లి కవిత (30) అత్త అయిన కేతమ్మ బట్టలు సరిగా పిండడం లేదని తిట్టడంతో క్షణిక ఆవేశానికి లోనై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా గమనించిన భర్త రమేష్ వెంటనే నర్సంపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు మతురాలి తమ్ముడు బొమ్మకంటి నరసింగం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఆత్మకూరు గ్రామాల మధ్య చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు శాయంపేట గ్రామంలో నిలిచిపోయాయి. ఈరోడ్డు నిర్మాణం కోసం రూ. 85 లక్షల నిధులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంజూరీ చేయించారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతుండడంతో ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు గండ్ర దంపతుల దష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి ఆర్అండ్‌బి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఇల్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారులతో మార్కింగ్ చేయించారు. ప్రజలే స్వచ్ఛందంగా తమ ఇండ్లను కూల్చివేసుకున్నప్పటికీ, పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇటీవల రోడ్డు పనులు ప్రారంభం కాగా రోడ్డుపక్కన సైడ్‌కాలువ నిర్మాణం చేపట్టాకే రోడ్డు పనులు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో కొన్ని రోజులుగా పనులు నిలిచిపోయాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కాంట్రాక్టర్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎట్టకేలకు మంగళవారం సి సి రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ చేపట్టగా, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి పాల్గొని రోడ్డు పనులను ప్రారంభించారు. గత కొన్ని ఏళ్లుగానిలిచిన రోడ్డు పనులు మంగళవారం ప్రారంభం కావడంతో శాయంపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు ఎంతో కృషి



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించాలని తన ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతీయ హైస్కూల్ లో తెలుగు భాషాదినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్, చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈసందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గిడు గు రామ్మూర్తి కృషి వల్ల తెలుగు భాష ప్రపంచంలోనే గొప్ప భాషగా ప్రఖ్యాతి పొందినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల పదాలు వాడకుండా తెలుగులో అనర్గళంగా ఉపన్యాసం పోటీని నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రోజా రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉచితవైద్య పరీక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీఎస్‌సీ హెల్త్ కేర్ తెలంగాణ భవన ఇతర రంగా కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం, కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులకూ ఉచితంగా వైద్య పరీక్షలు గత రెండురోజులుగా (బొంద్రాయి, యాదవ నగరు కమ్యూనిటీ హాల్, బీమరం హెల్త్ సెంటర్ దగ్గర) చెయ్యబడుతునారు. కావునా డివిజన్ లోని హెల్త్ కార్డ్ లేని ప్రజలు కూడా మాకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జక్కుల రజిత వెంకటేశ్వర్లు (శ్రీను) యాదవ్55వ డివిజన్ కార్పొరేటర్ విజ్ఞప్తి చేయగాడివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు హెల్త్ కేర్ వారు డివిజన్లోని లేబర్ కార్డ్ లేని ప్రతీ ఒక్కరికి కూడా ఉచిత వైద్య పరీక్షలు చేసుకోగలరనీ కోరుతున్నారు. ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నా మనవి.నోట్ 60సం"లోపుఉన్న ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డు పట్టుకొని రాగలరు ఇట్టి వైద్య పరీక్షలు ప్రైవేట్ హాస్పిటల్‌లో సుమారు రూ.20వేలు అవుతాయి. ఇవన్నీ పరీక్షలు ప్రభుత్వం ఉచితంగా చేయించుచున్నదిభీమారం హెల్త్ సెంటర్, యాదవ్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్వహించడం జరుగుతుంది.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ సంతాపం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండకు చెందిన రెండావుల వీరన్న తల్లి రెండావుల మల్లమ్మ అనారోగ్యంతో మతి చెందగా మతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరభద్రం, రామాలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం , మద్రెడ్డి కోటిరెడ్డి, వనం యాకాంతం, పెదకాసు మల్లయ్యలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

కివి పాఠశాలలో ఘనంగా మాతృభాషా, క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-మట్టెవాడ

గిడుగు రామ మూర్తి జన్మదినం పురస్కరించుకొని మాతృభాషా దినోత్సవం, సుప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవన్నీ కరీమాబాద్ కివి పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు తెలుగు అక్షరమాల వలె యూనిఫామ్ ధరించి కూర్చోవడం ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ అమ్మ అనే పిలుపులోని కమ్మదనం ఎలా ఉంటుందో మాతభాష అంతే మధురంగా ఉంటుందని మాతభాషతోనే పురోగతిని సాధించుకుంటామని అన్నారు. గిడుగు రామమూర్తి తెలుగు భాష అనేది ప్రజల భావాలకు అనుగుణంగా ఉండాలని వాళ్లకి అందరికీ అర్థమయ్యే రీతిలో రాయగలగాలని అందుకే వాడుక భాష చాలా అవసరమని గిడుగు రామమూర్తి భావించారనీ అన్నారు ఆయన తెలుగు భాషకు చేసినటువంటి విశిష్టసేవకి చిహ్నంగా వారి జన్మదినం అయినటువంటి ఆగస్టు 29న మాతృభాష దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు , ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నా మన మాతృభాషకు సాటిరాదని ఆ భాషలలో ఉన్నటువంటి ఔన్నత్యాన్ని మన భాషలోకి మార్చుకొని ప్రపంచ పటం లో మన భాషను నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని క్రీడలతో మానసికంగా ఉల్లాసంగ ఉండడంతో పాటు శారీరక శ్రమ కూడా అందుతుందని అన్నారు. ధ్యాన్‌చంద్ హాకీలో ఉత్తమ ఆటను ప్రదర్శించి ప్రపంచంలో భారత దేశ కీర్తిని చాటారని ఆయన జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. పాఠశాలలో వివిధ క్రీడల్లో తర్ఫీదు నేర్చుకుంటున్న పలువురు విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, తెలుగు ఉపాధ్యాయులు శాంతకుమారి, శీను ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'బంధు' పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం : దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికలకై ప్రజలను మోసపూరితంగా ఆకర్షించుకునేందుకు బీసీ, మైనార్టీ, దళిత బంధు పేరిట మభ్యపెడుతూ ప్రజలను ఆకర్షించుకునే దిశగా హామీలు గుప్పిస్తోందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్‌పార్టీ విస్తతస్థాయి సమావేశంకు దొంతి మాధవ రెడ్డి హాజరైట్కు మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరితపు హామీలు గురించి ప్రజలకు తెలియజేస్తూ పేద ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి తప్ప బిఆర్ఎస్ చేసిన అభివద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలన్నిటిని అర్హులందరికీ ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు, ఒకే విడతలో రెండు లక్షలరుణమాఫీ, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్ని, నిరుద్యోగ యువతకి రూ.4 వేల నిరుద్యోగ భతి, 10 లక్షల వడ్డీ లేని రుణాలను, కౌలు రైతులకు పెట్టుబడి సాయం రూ.15 వేల రూపాయల పెట్టుబడి సాయం, రూ.500 లకే గ్యాస్ సిలెండర్ అందించే పథకాలను విస్తతస్థాయిలో ప్రజలకు తెలియపర్చాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల దష్ట్యా కార్యకర్తలకు దొంతి దిశా నిర్దేశం చేశారు.



ఈ సమావేశంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, రామానంద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ల జగన్మోహన్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓటీసీ సెల్ కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మాధటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు సింగంప్రశాంత్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రామారావు శిరీషరామ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి నాగేంద్రమ్మ, వార్డు సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ, వరంగల్ జిల్లా జాక్ ఆధ్వర్యములో రాష్ట్ర జాక్ పిలుపుమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అమలు చెయ్యాలని ఉద్యోగులు మంగళవారం రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష 9 విభాగాలు డిపిఓ కార్యాలయ సిబ్బంది సిస్టం అనలిస్ట్, ఎపిఓ, టెక్నికల్ పర్సన్స్, డేటా ఎంట్రీ , మండల విద్యాశాఖ స్థాయిలోని ఎంఐఎస్, సిఓ, సిఆర్పి, ఐఈఆర్పి, పిటిఐ, మెసెంజర్, కెజిబివి, యుఆర్ఎస్తదితర సిబ్బంది పాల్గొన్నారు. రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఉపాధ్యాయసంఘాల రాష్ట్ర, జిల్లా నేతలు డిటిఎఫ్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సదాశివరెడ్డి, ప్రధాన కార్యదర్శులు బి.వెంకటరెడ్డి, తాటికాయల కుమార్, టిపిఎస్ జిల్లాఅధ్యక్షులు దాత మహర్షి, ఎస్.శ్రీనివాస్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు తదితరులు శిబిరాన్ని సందర్శించి ఉన్నత విద్యార్హతలైన బీఈడీ, టెట్ అర్హతలతో వివిధ విభా గాలకు కావలసిన విద్యార్హతలతో మెరిట్, రోస్టర్, రూల్‌అఫ్ రిజర్వేషన్, రాతపరీ క్షలతో కలెక్టర్లు చైర్మన్లగా జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికై పాఠశాల విద్యా కార్యక్రమాల విజయవంతానికి కషిచేస్తున్నారన్నారు. వీరు అన్నివిదాలా ఉద్యోగ క్రమబద్దీకరణకు అర్హులన్నారు. ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలను క్రమబద్ధికరించాలని అప్పటివరకు మినిమం టైమ్ స్కేలు అమలు పరచాలని డిమాండ్ చేసారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే ప్రభుత్వం నెరవేర్చకపోతేఉద్యమాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు. సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ నాయకులు కనకయ్య, రాజు, శశిధర్, ఎం శ్రీనివాస్, మొగిలిచెర్ల శ్రీనివాస్, స్వాతి, మనోజ, ఉమ తదితర నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని పర్వతగిరి చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రం లో మంగళవారం కొల్లూరు ప్రసాద్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన బిసి బంధు చెక్కును ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, కొల్లూరు సదానందం పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుల అరెస్ట్



నవతెలంగాణ-ధర్మసాగర్

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన సైబర్ నేరస్థులను అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సీఐ కె శ్రీధర్ రావు వారు తెలిపిన వివరాల మండలంలోని విలీన గ్రామమైన రాంపూర్ గ్రామానికి చెందిన బాకడి సుష్మాభర్త రాంబాబు గుర్తుతెలియ వ్యక్తి నుండి జూన్ నెలలో వాట్సప్ మెసేజ్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో కోర్టు లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మ పలుకుతారు.అది పూర్తిగా నమ్మిన సుష్మా అతనికి రెండు, మూడు దఫహాలుగా సుమారు రూ.99వేలు గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్‌పే చేస్తారు. ఆ తర్వాత గుర్తు తెలియని వ్యక్తి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో, సుష్మాతాను మోసపోయానని గమనించి, ఈ విషయంపై సైబర్ సెల్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేశారు. సైబర్‌క్రైమ్ వారి ఆదేశాల మేరకు 2023 జూలై 14న ధర్మసాగర్ పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి పై 420, 66- ఐటి ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించడం జరుగుతుంది.ఈ క్రమంలో ధర్మసాగర్ పోలీస్ వారు కాంట్రాక్ట్ పద్ధతిలో కోర్టు లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన వ్యక్తి కరీంనగర్ జిల్లా సైదాపురం మండలంలోని ఎలాబొత్తారం గ్రామానికి చెందిన నూనె సంతోష్‌గా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా, తాను తనతో పాటు అతని భార్య నూనె మమత, స్నేహితులు జమ్మికుంట మండలానికి చెందిన వడ్లూరి కిషోర్, సమ్మెట సాయి, సమ్మెట రాజేశ్‌ల సహాయంతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇంటర్నెట్ ద్వారా ప్రజలను నమ్మయిస్తూ డబ్బులు వసూలు చేస్తామని చెప్పారు. వీరిపై ధర్మసాగర్, సిద్దిపేట, మాధాపూర్, రాజేంద్ర నగర్, నేరేడ్ మెట్, సుబేదారీ, పర్వతగిరి పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు వీరు సుమారు 1,87,00,000/- వసూలు చేయగా, వీరి వద్ద నుండి కేవలం రూ1 లక్ష రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ కే. శ్రీధర్‌రావు నిందితులను అరెస్ట్ చేసి జుడీషియల్ కస్టడీ నిమిత్తంకోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ప్రజలందరూ ఇలాంటి సైబర్ నెరస్థుల మోసలకి గురికావద్దని సూచిస్తూ, ఎలాంటి సైబర్ మోసాలు/నేరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో కాజీపేట్ ఏసిపి డేవిడ్ రాజ్, సీఐ కే. శ్రీధర్ రావు, ఎస్సైలు బి. రాజు పి.ఫిలిప్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ హనుమ కొండ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్. మహేందర్‌జీకి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి మాట్లాడాతూ రాష్ట్రంలోని 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయని, విద్యాశాఖ 9,370 ఖాళీగా ఉన్నాయని గుర్తించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి 13,086 భర్తీ చేస్తామని, విద్యాశాఖామంత్రి 6,612 డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని, ప్రకటించిందని, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 18,588 ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ లో ప్రకటించారని, రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో స్పష్టత లేకుండా పోయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వల్లే ఇప్పటివరకు డీఎస్సీ వేయలేక పోయిందని, చాలామంది బిఈడి ,టిటిసి పూర్తిచేసుకుని, ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షల్లో క్వాలిఫై ఎదురు చూస్తూ ఉంటే, ప్రభుత్వంమాత్రం ప్రకటనలపేరుతో కాలయాపన చేస్తుంది, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వడం లేదని, మరోసారి నిరుద్యోగులను మోసం చేసేందుకే ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను యువత నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కూడా డీఎస్సీని వేయకపోవడం అంటే అభ్యర్థులను మోసం చేసినట్లేనని అన్నారు, మరోసారి ఎన్నికల్లో గెలిచేందుకు కోసమే డీఎస్సీ ప్రకటన చేస్తుందని, నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మెగా డీఎస్సీని ప్రకటించి రాష్ట్రంలో ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు అనిల్, మాటూరి సతీష్, కుర్ర హర్ష, అనిల్, లు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆటోలో ప్రయాణికురాలు పోగొట్టుకున్న బ్యాగును అందులో 24 తులాల బంగారాన్ని తిరిగి అప్పగించి ఓఆటోడ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. 27వ డివిజన్ యాకూబ్ పూర చెందిన ఫహీముద్దీన్ అనే వ్యక్తి ఆటో నడుపకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వరంగల్ చౌరస్తాలో ముగ్గురు మహిళలు పహీముద్దీన్ ఆటో ఎక్కి కాశిబుగ్గలో దిగే సమయంలో తమ బ్యాగును ఆటోలో మర్చిపోయారు. ఆటో డ్రైవర్ పహీముద్దీన్ ఆ బ్యాగు తెరిచి చూడగా అందులో 24తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. బాధిత మహిళలను పహీముద్దీన్ వెతుకుతున్న క్రమంలో వారు వరంగల్ చౌరస్తాలో ఏడుస్తూ కనిపించారు. దీంతో పోలీసుల సమక్షంలో బ్యాగుతో పాటు 24 తులాల బంగారు ఆభరణాలను బాధిత మహిళలకు పహీముద్దీన్ అందించారు. విషయం తెలిసిన 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మంగళవారం ఆటో డ్రైవర్ పాహిముద్దీన్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు చింతాకుల సునీల్, 27 డివిజన్ అధ్యక్షుడు రమేష్ స్థానిక పెద్దలు, ముస్తఫా, పాషా, నయీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు ఎండి రాజ్ మహమ్మద్ అన్నారు. శాయంపేట గ్రామంలో మంగళవారం ఇంటింటి సర్వే చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గండ్ర దంపతులు హయాంలో మండలంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథంపడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, విశ్వనాథం, రవి, చంద్రశేఖర్, సాయికుమార్, నరేందర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యుత్ వినియోగదారుల బిల్లులు సకాలంలో చెల్లించాలని ఏఈ రవి కుమార్ తెలిపారు.. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో విద్యుత్ బిల్లుల ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటియం, ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా బిల్లులను చెల్లించవచ్చు అని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్ల గ్రామంలో దయ్యాల కార్తీక్ భార్య దయ్యాల అనుష మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పరకాల మండలాధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి వారిపార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంఘీభావం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. వారి వెంట కాంగ్రెస్‌నాయకులుబల్లు రమేష్, మంద నాగరాజు, అల్లం రఘునా రాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, మాచపోయిన అజయ్, కట్టగాని రాకేష్, ఉడుత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు వచ్చాయి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మెరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి ఎండి రహీమ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హామీలు ఆమలు చేయడంలో వైఫల్యాలను నిరసిస్తూ నయీమ్ నగర్ నుండి టీడీపీకార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరారు హనంకొండ కలెక్టర్ వినతిపత్రం సమర్పణ. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్షరుపాయల పంట రుణమాఫీ సకాలంలో చేయకపోవ టం వలన వడ్డీ పెరిగి రైతులకు మెయలేని బారం అయిందని ,వెంటనే వడ్డీతో లక్షరుపాయలు మాఫీ చెయాలని, ఖాళీ స్థలం ఉన్న పెద్దవారికి ఇంటి నిర్మాణం కోరకు 5లక్షలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చెసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి యన్ టియుసి ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, పార్లమెంటు ఉపాధ్యక్షులు బర్ల యాకుబ్, కోశాధికారి కాగితాల జయశంకర్, కార్యదర్శులు హరి ధాస్యం సురేష్, మాడగాని మనోహర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొంగర ప్రభాకర్ నాయకులు రవీందర్ గుప్తా, చిలివెరు మహేశ్, గొల్లపల్లి ఈశ్వర చారీ, కలమాల మహేందర్, కిన్నెర సుధాకర్, బింగి మల్లేశం, తోట రమేష్ ఉన్నారు.

వికలాంగురాలికి లయన్స్‌క్లబ్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-హన్మకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో వికలాంగురాలికి 24 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సోమవారం హంటర్‌రోడ్ శాయంపేట లయన్స్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల వరదలతో నష్టపోయిన బాధితురాలైన వికలాంగ మహిళ సౌమ్యకు క్లబ్ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందజేశారు. లయన్ రాంచదర్‌రావు 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో లయన్ పోకల చందర్, లయన్ సుభాష్, క్లబ్ ప్రెసిడెంట్ సయ్యద్ సర్వరాజుద్దీన్, లయన్ రమణారెడ్డి, లయన్ వినోద్, లయన్ రమేష్‌బాబు, లయన్ ఎస్.ఎం. రెడ్డి తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఐడియల్ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హన్మకొండ జులైవాడలోని ఐడియల్ హైస్కూల్‌లో క్రీడా పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, వాలీ బాల్ ,టెన్ని కోయిట్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, చెస్ పోటీలు నిర్వహించి, విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ అధ్యక్షులు సయ్యద్ సర్వరాజ్ ఉద్దీన్, కార్యదర్శి వినోద్ ఆనంద్ , కోశాధికారి రమేష్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ ఇక్బాల్ మొహియుద్దీన్, సయ్యద్ ఫిరోజ్ మాట్లాడతారు క్రీడల్లో మానసిక శారీరక ఎదుగుదలకు దోహదపడుతాయన్నారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ సర్వరాజ్‌ఉద్దీన్ మాట్లాడుతు విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోను రాణించాలని, కేవలం చదువులకే పరమితం చేయకుండా ఆటపాటల్లోను సాంస్కృతిక కార్యాల్లోనూ భాగసామ్యులు చేయాలన్నారు. ధ్యాన్‌చంద్ విశ్వ క్రీడా వేదికపై భారత పేరు వినిపించేలా వరుసగా మూడుసార్లు పసిడిపతకాలు సాధించిన సిసలైన విజేతఅన్నారు. కార్యక్ర మంలోఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఖాజాపాషా, ప్రవీణ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఎంట్రీ ఇచ్చిన డాక్టర్ కాళీ ప్రసాద్

రాజకీయ నాయకుల్లో మొదలైన చర్చ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రముఖ వైద్యులు ఉమ్మడి జిల్లా ఉమ్మడి జిల్లా సూపరిచితులు డాక్టర్ కాళీ ప్రసాద్ ఖమ్మం సభలో అమిత్‌షా ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన అనంతరం ఆత్మకూరులోకి రావడం వివిధ పార్టీ నాయకులలో చర్చఅంశంగా మారింది. హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు ఉమ్మడి జిల్లాలోనే సుపరిచితులైన డాక్టర్ కాళీ ప్రసాద్ బిజెపి పార్టీలో చేరడంతో కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. పరకాల నియోజకవర్గంలోబిజెపి జండా ఎగరవేస్తామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ కాళీ ప్రసాద్ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతోపాటు అణగారిన వర్గాలకు సన్నిహితుడని చెప్పుకుంటున్నారు. ఎంతో మందికి వైద్య సేవలు అందించడంతో పాటు జిల్లాలో ఉమ్మడి జిల్లాలోనే వివిధ ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాలతో పేరుందని చర్చించుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డు, గ్రామ పంచాయతీలు,స్మశాన వాటికలు, మహిళా సంఘాలభవన నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మండలాలకు కేంద్ర ప్రభుత్వం మండలాలకు అందించిందని ఈ పథకాలను గ్రామాలలో ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు తెలియచేసి భారీ మెజారిటీతో పరకాలలో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం ఇచ్చిన పథకాలు ప్రజలకు తెలియజేస్తే బీజేపీనే ప్రజలు ఆదరిస్తారని బిజెపి నాయకులు ప్రగాఢ విశ్వాసంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది.



ఆయిల్ పామ్ పంటలను పరిశీలన

నవతెలంగాణ -ములుగు

జిల్లాలోని చల్వాయి గ్రామంలో కంకణాల కనకయ్య ఆయిల్ పామ్ తోట, డ్రిప్ యూనిట్‌ను మంగళవారం జిల్లా వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్ అధికారి కెప గౌస్ హైదర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుకు పలు సూచనలు చేశారు. రైతుకు అంతర పంటగా వివిధ రకాల కూరగాయలు బెండ, వంగ, క్యాప్సికమ్, క్యాబేజ్, కాలిఫ్లవర్, టమాటా పంటల సాగు చేయాలని సూచించారు. కొబ్బరి మొక్కలను బోర్డర్ ప్లాంటేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, ఉద్యాన అధికారులు కల్యాణి, వేణు మాధవ్, మండల వ్యవసాయ అధికారి జితేందర్, ఉద్యాన వన విస్తరణ అధికారి రమేష్, మైక్రో ఇరగేషన్ ఇంజినీర్ వినోద్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు సందీప్, నరేష్ పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని భారతదేశ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌కు గౌరవ సూచకంగా ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వ్యాయామ ఉపాధ్యా యుడు ఈరల్ల మోహన్ క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం విద్యార్థుల్లో దాగిన ప్రతిభను ఉత్తమ క్రీడా నైపుణ్యంతో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. అందులో భాగంగా కబడ్డీ , ఖోఖో, రన్నింగ్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, లాంగ్ జంప్, జావలిన్ త్రో వంటి ఆటలలో విద్యార్థులు పోటీపడి బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి మా పాఠశాల వేదికగా ఉందని ఎంతోమంది క్రీడా నైపుణ్యం కలిగిన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో పంపించడంవల్ల తల్లిదండ్రుల ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చే దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నామనిని తెలియజేసి అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఈరల్ల మోహన్, కంకల దేవేందర్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడా సంకల్పం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-మహాముత్తారం

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మాదారంలో ధ్యాన్‌చంద్ జన్మదిన సందర్భంగా పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి సుధీర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో అర్హత సాధించినందుకు సన్మానించారు. రాష్ట్రస్థాయి టెన్నికైట్లో ప్రతిభ కనబర్చిన ఇ రవితేజను సన్మానించారు. పీడీ జితేందర్‌ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సత్కరించి అభినం దించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శివరాజం, వార్డెన్ రమేష్, పిడి ఎన్ జితేందర్ నాయక్, హెచ్ రాజు ,ఆర్ విశ్వనాథం ,ఏ రాజు , సిహెచ్ మణికుమార్, ఎం మహేష్ పాల్గొన్నారు.



శ్రీనారాయణ హైస్కూల్‌లో క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీనారాయణ హైస్కూల్‌లో మంగళవారం కవి, పండితుడు గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ (క్రీడాకారుడు) జన్మదినాన్ని స్మరించుకుంటూ తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు క్రీడలు ఆటల పోటీలు, తెలుగు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రిన్సిపాల్ స్రవంతి , కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవిలు పాల్గొని మన మాతృ భాష గొప్పతనాన్ని, విద్యా విధానంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

పాత వస్తువుల వేలం

నవతెలంగాణ-ములుగు

జిల్లా పోలిస్‌శాఖకు సంబంధించిన నిరుపయోగంగా ఉన్న వాహనాల పాత బ్యాటరీలు, టైర్లు, వాహనాల విడి భాగాలు తదితర ఇతర వస్తువులను వేలం వేస్తామని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్ కార్డుతో సెప్టెంబర్ 4 న ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హాజరు కావాలని అన్నారు. బ పూరన్ని వివరాలకు నోడల్ అధికారి 8712670107లో సంప్రదించాలన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ఆర్గానిక్ వ్యవసాయంపె అవగాహన కల్పించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల్లో పూర్వ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి గేదెలు ఆవులు, మేకలు పశువులు పెంచేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు ఎక్కువగా పత్తి, మిర్చి వాణిజ్య పంటలపై ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రైతులకు పత్తి, మిర్చి తోటలతోపాటు పూల మొక్కలు, కూరగాయలు, ఆకుగూరలు పండించేలా అవగాహన కల్పించాలన్నారు. చేపలు చెరువుల్లోనే చేపలు పెంచేలా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసి ముదిరాజుల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. పట్టణంలో చేపల క్రరీ పాయింట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులకు చేపల అమ్మకానికి ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో కోతులు, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడవి పందుల వల్ల పంటలు దెబ్బతింటున్నాయని



వాటి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల వరదలు వచ్చిన మోరంచపల్లిలో ఆయిల్‌పామ్ సాగు పంట నష్టం కాలేదని అన్నారు రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆయిల్‌పామ్, తోటల పెంపకం పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జక్కు శ్రీహర్షిణి మాట్లాడారు. ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, సీఈవో విజయలక్ష్మి, జెడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, జోరుక సదయ్య, డీఏఓ విజయ్ భాస్కర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, ఫిషరీష్ అధికారి అవినాష్, పశుసంవర్ధక శాఖ రంగారావు, జెడ్పీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ

విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో దాదాపు రూ.6 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మెన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డిపై ప్రముఖ ప్రజా గాయకుడు, సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ రాసిన పాటలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు రానున్న ఎన్నికల్లో గండ్ర వెంకట రమణారెడ్డి కె ఓటు వేస్తామని తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా రైతుల మేలుకోరి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉన్న



కరెంట్ వస్తే ఒక వార్తా అని, అట్లాగే సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ పోతే వార్త అన్న తీరుగా ఉందన్నారు. గొర్లవీడు గ్రామంలో ఒకే రోజు రూ.6కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కరోనా కాలంలో రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా అభివృద్ధి కార్యక్రమాలను ఆపలేదన్నారు. నేడు వికలాంగుల పింఛన్ రూ.4016 ఇస్తున్నారన్నారు. ఇప్పుడు దాదాపు రూ.19000కోట్లతో రుణమాఫీ చేశారన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు నుంచి రూ.15లక్షలు మంజూరు చేశారు. ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, గొర్లవేడు సర్పంచ్ తాటికంటి శంకర్, ఉపసర్పంచ్ నైనోద్దీన్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కేసీఆర్ పాలనంత వైఫల్యాలు, మాయమాటలే

టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ

కోఆర్డినేటర్ మొక్కిరాల జనార్ధన్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేసీఆర్ పాలన వైఫల్యాలతో మాయమాటలతో మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నాడని టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మొక్కిరాల జనార్ధన్ రావు అన్నారు. కేసీఆర్ రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌డీఓ రమాదేవికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనారిటీలకు, గిరిజనులకు, దళితులకు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలు సీఎం కేసీఆర్ అమలుపర్చలేదన్నారు. ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామన్న హామీని విస్మరించారన్నారు. 22 లక్షలకు పైగా ఇండ్లు లేని పేదలు ఉంటే, దాదాపు 3 లక్షల డబుల్ బెడరూం ఇండ్లను నిర్మిస్తామని చెప్పి, కొన్నింటిని నిర్మాణం చేసి పంపిణీ చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ఇల్లు కట్టుకోవడానికి ఖాళీస్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల నుండి రూ.6 లక్షల వరకు ఇస్తామని చెప్పి విస్మరించారన్నారు. ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షలు ఇస్తామని దరఖాస్తులకు 3 రోజులు సమయం కేటాయించి ప్రజలను మోసం చేసి మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు.





నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, 2 లక్షల పోస్టులు ఖాళీగా ఉంటే 80,000 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి ప్రశ్నాపత్రం లీకేజీ చేసి నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తామని చెప్పి యువతను మోసగించిందన్నారు. ఒక బడ్జెట్‌లో రూ. 1810 కోట్లు పెట్టిన ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. రైతులకు లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఐదు సంవత్సరాలు అవుతున్నా పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. బ్యాంకులలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోవడంతో రైతుల ఖాతాలను డిఫాల్టర్‌గా చేశారన్నారు. వడ్డీ మీద వడ్డీ వేయడంతో తీసుకున్న పంట రుణానికి రెట్టింపు స్థాయి అప్పు పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే మాఫీ వడ్డీ కూడా సరిపోవడం లేదని అన్నారు. ఇంకా సుమారు 20 లక్షలకు పైగా రైతులు రుణమాఫీకి నోచుకోలేదని విమర్శించారు. ధరణి లోపాలను సరి చేయడాన్ని విస్మరించిందన్నారు. సుమారు 23 లక్షల భూమి నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. సుమారు 4 లక్షల మంది రైతులు తమ భూములపై హక్కు పత్రాల కోసం పెట్టుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కూడా గుంజుకుందని, అన్నారు. ప్రభుత్వ హామీ మేరకు మూడు లక్షల మందికి ఇవ్వాల్సి ఉంటే 0.5శాతం కూడా ఇవ్వలేదన్నారు. అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఇతర రైతులకు పోడు భూమి పట్టాలిస్తానని చెప్పారని, గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములు ధరణిలో చూపించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షల దరఖాస్తులు పెట్టుకుంటే కేవలం కొంతమంది మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు.

గిరిజనులు, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు అమలుకు నోచుకోలేదని అన్నారు. పలు సందర్భాలలో వచ్చిన ఉపఎన్నికల్లో దళిత, గిరిజన, బిసి, మైనార్టీ బందులు ప్రకటించి నామమాత్రంగా చేశారన్నారు. ఎస్సీలకు 10 నుంచి 15 వేల కోట్ల రూపాయలను గిరిజనులకు 6వేల నుంచి 8వేల కోట్ల రూపాయలను ప్రత్యేకంగా నిధులు ఇచ్చి వారి సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని చెప్పి విస్మరించిందన్నారు. మహిళలకు ఇస్తానన్న వడ్డీ రాయితీపై ప్రభుత్వం మాట తప్పిందన్నారు. నాలుగు సంవత్సరాలలో మిత్తిని డ్వాక్రా గ్రూపులకు చెల్లించలేదన్నారు. దీంతో వడ్డీ భారం మహిళలపై పడిందన్నారు. 2018 నుండి ఇప్పటివరకు బ్యాంకుల్లో సుమారు 35700 కోట్ల రూపాయలు మహిళలు సంఘాలు తీసుకున్న అప్పుకు రూ.4000 కోట్ల మిత్తి చెల్లించారని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం మహిళా సంఘాల ఖాతాలో జమ చేయలేదన్నారు. జిల్లాలో, నియోజకవర్గాల్లో అనేక హామీలు ఇచ్చి విస్మరించారన్నారు. ఇప్పటికైనా ఇల్లు నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న పేదవారికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. ఐదు నుండి రూ. ఆరు లక్షలు ఇవ్వాలన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ పంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3016 ఇవ్వాలని, నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల లక్ష రుణమాఫీకి వడ్డీతో సహా పూర్తిస్థాయిలో అందరికీ చెల్లించాలని, పంట బీమాను ప్రవేశపెట్టి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలన్నారు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకుండా సులభతరం చేయాలని, రైతులు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న గిరిజన, ఇతర రైతులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలి. దళిత, గిరిజన, మైనార్టీ, బీసీ బందులను పారదర్శకంగా అమలు చేయాలన్నారు.గిరిజనులకు మైనార్టీలకు ఇస్తామన్న రిజర్వేషన్లను అమలు చేయాలని,మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని బ్యాంకు ఖాతాలో జమా చేయాలన్నారు. లేదంటే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజునాయక్, పెద్దపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు అందే భాస్కరాచారి, వరంగల్ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి, మాచర్ల నగేష్, తదితరులు పాల్గొన్నారు

తునికాకు బోనస్ చెల్లించాలని కూలీల ధర్నా

అటవీ రేంజ్ కార్యాలయాన్ని చుట్టుముట్టిన కూలీలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని మండల కేంద్రానికి చెందిన తునికాకు కూలీలు మంగళవారం స్థానిక చెక్ పోస్ట్ వద్ద 163 జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ముందుగా అటవీశాఖ రేంజ్ కార్యాలయం చుటుముట్టిన కూలీలు శాఖ అధికారులు ఎవరు లేకుండా పోవడంతో కార్యాలయాన్ని చుట్టుముట్టారు. వారు వస్తున్నారన్న సమాచారం తెలుసుకొని కార్యాలయంలో ఎవరూ లేకుండా పారిపోయారని కూలీలు లాల్చి, మదనమ్మ తదితరులు వాపోయారు. అటవీశాఖ అధికారులు ఎవరు కూడా రాకపోవడంతో రోడ్డుపై చేరి ఆందోళన చేపట్టగా రెండు కిలోమీటర్ల మేర ఇరువైపులా వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. కూలీలు కేవలం చింతలపల్లి రవి అనే తునికాకు కల్లేదారికు సంబంధించిన వారికే బోనస్ డబ్బులు పడేటట్లు చేశాడన్నారు. మిగతా వారికి ఎవరికి పడలేదని ఉపసర్పంచ్ అరుణ మండిపడ్డారు. 2015 నుండి ఇప్పటివరకు తునికాకు కోసిన కూలీలకు పడకుండా కేవలం రాజకీయ పార్టీ అండదండలు డబ్బు బలం ఉన్న వారికే ఈ డబ్బులు పడ్డాయని ఆరోపించారు. సుమారు 300 మంది కూలీలు కార్యాలయానికి వచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఒక్కొక్కరు అకౌంట్లలో రూ.పదివేల నుండి లక్ష రూపాయల వరకు పడటం ఏమిటని వారు అటవీ శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అటవీశాఖ అధికారులు కల్లేదారులు కుమ్మక్కై తమ డబ్బులు మొత్తం నొక్కేశారని ఆరోపించారు. సర్వే చేసి తునికాకు కోసిన కూలీలు వారి వివరాలకు అనుగుణంగా డబ్బులను జమ చేయకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని కూలీలు హెచ్చరించారు. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఘటనాస్థలికి చేరుకుని కూలీలను శాంతింప చేసి రోడ్డుపై నుంచి అటవీ శాఖ



కార్యాలయానికి తీసుకెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. తమకు డబ్బులు వచ్చేలా చేయాలని, లేదంటే కార్యాలయానికి తాళం వేస్తామని కూలీలు అటవీశాఖ అధికారుల తీరును హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఖాతాల్లో కూలీల డబ్బు జమైనట్లు తమకు తెలిసిందని కూలీలు ఆరోపించారు. ఎవరెవరికి ఎంత అమౌంట్ జమ చేశారో తమకు ఆధారాల రూపకంగా ఇవ్వాలని కలేదారు చింతలపల్లి రవి కోరారు. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వీరన్న హనుమంతరావు, కూలీలు 300 మంది పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన చేపట్టారు. సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ 18 ఏళ్లుగా పనిచేస్తున్నామని అన్నారు. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ నేటి వరకు తాము ఉద్యోగభద్రతకు నోచుకోలేదన్నారు. వెంటనే కనీస వేతన స్కేలును అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య



బీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. తదితరమ న్యాయమైన డిమాండ్లన్నింటిని నెరవేర్చాలని కోరారు. అనంతరం టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మొకిరాల జనార్దన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదం సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా విద్యాశాఖ విభాగమైన సమగ్ర శిక్షలోని వివిధ విభాగాల్లో కాంటాక్ట్ విధానంలో చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నార న్నారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల అందరినీ క్రమబద్ధీకరిస్తామని హామీలిచ్చిన సీఎం నేడు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. 2019 నుండి వర్తింతప చేసి దాదాపు 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వసంతలక్ష్మి, వేణు, వర్కింగ్ ప్రసిడెంట్ చాంద్ పాషా, ఉపాధ్యక్షులు సుదర్శన్, సంపత్, నాగరాజు, చంద్రమౌళి, రాజయ్య వెంకన్న, శ్రీనివాస్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే....

కర్కపల్లి గ్రామ కమిటీ, యూత్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ అన్నారు. మంగళవారం కర్కపల్లి గ్రామంలో గ్రామ కమిటీతోపాటు యూత్ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా కస్తూరి కుమారస్వామి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకన్న, యూత్ విభాగం గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్ర కష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆది మహేష్‌లను ఎన్నుకున్నారు . రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు రెండు ఒకటేనని అన్నారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేశారన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి భయపెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను, మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, సీనియర్ నాయకులు సామినేని నాగేశ్వరరావు, ఒద్దుల అశోక్‌రెడ్డి, తూర్పునూరి రమేష్, సామినేని వెంకటేశ్వర్లు, పొట్ల శ్రీనివాస్, ఈడబోయిన వెంకన్న, బుర్ర లింగయ్య, ఏకాంబ్రం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, పిల్లలు చిన్నతనం నుండే క్రీడల్లో చురుకుగా పాల్గోనేలా వారి తల్లిదండ్రులు ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఛలో మైదాన్ పేరిట నిర్వహించిన క్రీడా అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ప్రాంతం ప్రపంచస్థాయిలో హాకీ క్రిడలో



మంచిస్థానంలో ఉందని అన్నారు. ఒక్క తెలుగు ప్రాంతాల నుండి ప్రపంచస్థాయి క్రీడల్లో పాల్గోని పథకాలు సాధించిన క్రిడాకారులు ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో క్రిడల్లో ఉన్నత స్థానాలను అధిరోంచడానికి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గెలుపొందిన బాల బాలికలకు అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, డీఆర్డీఓ నాగ పద్మజ, డీవైఎస్ఓ వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, డి డబ్ల్యు ఓఈపి ప్రేమలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిఎల్పిఓ స్వరూప, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా అంగన్వాడీ సెంటర్



నవతెలంగాణ-నర్సింహులపేట

తెలంగాణ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే సంకల్పంతో అంగన్వాడీ సెంటర్లను నెలకొల్పింది. అంగన్వాడీ సెంటర్‌లో వసతులు లేక వెలవెలబోతున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగరం స్టేజి సమీపంలోని జగ్గయ్య తండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అంగన్వాడీ సెంటర్‌ను ఆనుకొని పెంటకుప్పలు, పాఠశాల ఆవరణంలోనే పశువులు కట్టేయడం, అంగన్వాడీ సెంటర్ చుట్టూ చెత్తాచెదారం,అపరిశుభ్రంగా ఉండడంతో పాములు ఎప్పుడొస్తాయోననే భయం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంబంధిత జిల్లా ఐసిడిఎస్ అధికారులు స్పందించి అంగన్వాడీ సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కల్వల మోడల్ స్కూల్‌కి ఆర్టీసీ బస్సులు నడపాలి

సీవైఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శరత్



నవతెలంగాణ-కేసముద్రం

మండలంలోని కల్వల గ్రామా శివారున వున్న మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ డిపో సూపరింటెంట్‌కు ఆమ్ ఆద్మీ విద్యార్థి సంఘం ఆధ్వర్యములో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీవైఎస్ఎస్ అధ్యక్షుడు గుగులోతు శరత్ మాట్లాడుతూ మోడల్ స్కూల్‌కి దాదాపు 300 మంది విద్యార్థులు ప్రైవేట్ వాహనంలో వస్తున్నారని, సంవత్సరానికి 20 వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యం కోసం అన్ని రూట్‌లలో బస్సు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట రాజేందర్, పటేల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలి : సీపీఐఎంఎల్

నవతెలంగాణ-నరసింహులపేట



మండల కేంద్రంలో సీపీఎంఎల్ ప్రజా పంథా కార్యకర్తల సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది నిరుపేదలు గూడు లేకుండా ఉన్నారు. నిలవ నీడ లేని పేదలు పిల్ల పాపలతో అరకొర నివాస సౌకర్యంతో కూలీ నాలీ చేస్తూ బతుకీడుస్తున్నారు. వీరికి సరైన నివాస సౌకర్యం లేదు. కావున అర్హులైన ప్రజలందరికీ తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ ఇంటికి సరిపడా ఆర్థిక సహాయం కానీ ఇవ్వాలన్నారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికార పార్టీ వారికే కాకుండా ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇల్లు కట్టించి ఇవ్వడమో లేదా ప్రతి ఇంటికి 15 లక్షల ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలో వేయడమో చేయాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గృహలక్ష్మి పథకం మొత్తం బీఆర్ఎస్ నాయకులకు ఇస్తున్నారని దళిత బంధు కూడా పార్టీ కార్యకర్తలకు తప్ప, వేరే వాళ్లకు ఇవ్వకుండా వాళ్లే పంచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి, సరైన లబ్దిదారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, రాములు నాయక్, రాజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన మండల పీఆర్‌టీయూ నాయకులు



నవతెలంగాణ-నరసింహులపేట

రాష్ట్ర సమగ్ర శిక్ష యూనియన్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు ర్యాలీ, ధర్నా కార్యక్రమంను జిల్లాజాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్నాను నర్సింహులపేట పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శిలు సందర్శించి సంఘీభావం తెలిపారు.అనంతరం అధ్యక్షుడు పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకమైన బాధ్యతలను, పనులను సమగ్ర శిక్షా ద్వారా ఆర్డినేటర్, సీఆర్పీలు, మెసెంజర్లు కీలకం అన్నారు. వారికి సమాన పనికి సమాన వేతనం, అలాగే కనీస వేతనం అమలు, మహిళా ఉద్యోగినిలకు ప్రసూతి సెలవులతో కూడిన వేతనం, అందరినీ రెగ్యులర్ చేయాలని యూనియన్ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు వీరన్న, రవి, నాగేశ్వర్‌రావు, నరహరి, శేషుకుమార్, పిఆర్‌టియు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పూర్ణచందర్, కొండా సంజీవలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోనిఛాగల్ గ్రామంలో వైట్ల యాదగిరి(80) మరణించగా, మంగళవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, కడియం సోషల్ మీడియా ఇంచార్జ్ భాస్కుల సమ్మయ్య గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్ పాల్గొన్నారు.

బీజేపీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల గోస బీజేపీ భరోసా పేరుతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం రైతులను మోసం చేయడానికి పెట్టిన సభని, బీజేపీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లో జరిగిన సమావేశంలో రాములు మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడం కోసం చేయాల్సిన ప్రయత్నాలు అన్ని చేసిందని, ఢిల్లీలో రైతుల పోరాట ఫలితంగా తాత్కాలికంగా ప్రభుత్వం వెనక్కు తగ్గిందని తెలిపారు. తిరిగి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని కోరారు. ఢిల్లీ రైతుల పోరాట సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కేంద్ర మంత్రి తన కారుతో రైతులను చంపించిన మంత్రిపై కనీస చర్యలు కూడా తీసుకోలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయలేని బీజేపీ రైతుల గురించి మాట్లాడమంటే తలారి ఉరి గురించి సుద్దులు చెప్పినట్టు ఉంటుందని తెలిపారు.రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం మనలేదని ఆయన అన్నారు.బీజేపీ అమలు చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో రైతులు, కూలీలు, కార్మికులు కలిసికట్టుగా తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునగంటి రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్లు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-తరిగొప్పుల

కుటుంబకలహాలతో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సోమవారం రోజున సోలిపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని సోలిపుర్ గ్రామానికి చెందిన పండుగ రాజు(24) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించు కునేవాడు. ఈ క్రమంలో ఆర్థిక సమస్యల వలన తాగుడుకు అలవాటు పడి, సోమవారం సాయంత్రం అట్టి విషయంలో తల్లి అతన్ని మందలించగా మృతుడు పండుగ రాజు, ఆతని తల్లికి గొడవ చోటు చేసుకుంది. దీంతో మనస్తాపానికి గురై ఇంటిలో ఫ్యానుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-గార్ల

పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి అయిదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై జానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పూమ్య తండ శివారులోని ఓ చెట్టు కింద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించగా ఐదుగురు పేకాట రాయులను పట్టుకున్నామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పేకాట రాయుళ్ల నుండి 4 సెల్ ఫోన్‌లు, మూడు ద్విచక్ర వాహనాలు, 3520 రూపాయలు సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.అక్రమంగా పేకాట ఆడితే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న హెచ్చరించారు.

వీర వనిత ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకటేశ్వర చారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. గతంలో సీపీఎం, ప్రజా సంఘాలు పలు పార్టీల ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరిగితే సుందరీకరణ పేరుతో చౌరస్తాలో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని తొలగించి స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరుస్తే సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపడితే స్థానిక గ్రామపంచాయతీ అధికారులు నెల రోజుల్లో పున ప్రతిష్ట చేస్తామని హామీ ఇచ్చారని నెలలు గడుస్తున్నప్పటికీ పలుసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను అడగగా ప్రనులు ప్రారంభం చేశారు. కానీ నత్తనాడకన కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది అన్నారు.సెప్టెంబర్‌నెలలో ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొనిరాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని అప్పట్లో గా ఐలమ్మ విగ్రహం పున ప్రతిష్ట చేయాలని, పనులు నత్తనడకన సాగటంలో ఆంతర్యం ఏమిటి అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, రాములమ్మ, మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, కాకర్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసీ విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

సీటు వచ్చినా అడ్మిషన్ ఫీజు కట్టలేని దీని స్థితి

దాతల కోసం ఎదురు చూపు

విద్యార్థి దీనస్థితిపై ఐటీడీఏ అధికారుల విచారణ

నవతెలంగాణ-గూడూరు

మట్టిలో మాణిక్యముల ఆదివాసి విద్యార్థిని కొట్టెం కుసుమాంజలికి ఎంబీబీఎస్ సీటు వరించినా అడ్మిషన్ ఫీజు లక్ష ముప్పై వేలు కట్టలేని పరిస్థితిలో దీనస్థితిలో కుటుంబం నెలకొంది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి కొట్టెం వెంకన్న సుభద్ర దంపతులకు కూతురు కుసుమాంజలి భద్రాచలంలో నిట్ పరీక్షలు రాసింది ఈ పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోని చల్మడ ఆనంద రావు మెడికల్ కాలేజీలో సీటు వరించింది. కానీ కనీసం అడ్మిషన్ ఫీజు కట్టలేని దీని స్థితిలో ఉంది తల్లిదండ్రులు కూలి పోతే తప్ప జీవనం కొనసాగదు. ఈ పరిస్థితుల్లో యువకులు గ్రామంలో సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సాయం చేయాలని వేడుకున్నారు.ఎంబీబీఎస్ సీటు సాధించిన కుసుమాంజలికి ఆర్థిక సాయం అందజేయాలని తల్లిదండ్రులు వెంకన్న సుభద్ర వేడుకొన్నారు.ఫోన్ పేనెంబర్ 70138 04527 దయచేసి దాతలు ఆర్థిక సాయం అందించాలని వేడుకొన్నారు.

స్పందించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు..

గిరిజన విద్యార్థిని యొక్క స్థితిగతులపై ఆరా తీసిన ఏటిడిఓ భాస్కర్ కొట్టెం కుసుమాంజలి దీనస్థితిపై సమాచారం తెలుసుకున్న ఐటీడీ అధికారులు కుటుంబ పరిస్థితి పై ఆరా తీశారు. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టెం కుసుమాంజలికి కరీంనగర్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు రాగా ఆ విద్యార్థిని ఆర్థిక స్తోమత, ఐటీడీఏ పీవో అంకిత, మహబూబాబాద్ డిడి మంకిడి ఎర్రయ్య ఆదేశాలతో కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్ ముచ్చర్ల గ్రామానికి చేరుకొని కొట్టం కుసుమాంజలి ఇంటికి చేరుకొని అధ్యయనం చేసి నివేదిక రూపంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు నివేదిక పంపించారు గిరిజన విద్యార్థినికి పూర్తిస్థాయిలో నాలుగు సంవత్సరాల గాను అయ్యే ఖర్చు గిరిజన సంక్షేమ శాఖ నుండి భరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వారి వెంట స్థానిక ఎంపీటీసీ ప్రసన్న రమేష్,ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు బత్తుల శ్రీనివాస్, పెనుక ప్రభాకర్,వెంకన్న, లక్ష్మయ్య, కొట్టం కృష్ణ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

మహబూబాబాద్ జిల్లాలో ఐటీడీఏ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం

మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్లో ఉత్తమ అధికారంలోకి రాగానే మహబూబాబాద్‌లో గిరిజన అభివృద్ధికి ఐటిడి ఏర్పాటు చేస్తామని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ దళిత, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. శనివారం చేవెళ్లలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 12 హామీలు ఇచ్చా అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల పెంపు ఎస్సీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18%కి పెంపు పెంచుతామన్నారు ఎస్సీ, ఎస్టీలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.అన్ని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లు ప్రైవేట్ విద్యా సంస్థల్లో అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ సర్కార్ లాక్కున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములన్ని తిరిగి అన్ని హక్కులతో పున ర్ధరణ చేస్తామన్నారు. పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. సమ్మక్క సారక్క గిరిజనాత్మక పథకం కింద గ్రామ పంచాయితీలకు ఏటా రూ. 25 లక్షలు కేటాయింపు చేస్తామన్నారు. ఎస్టీ కార్పోరేషన్ల ఏర్పాటు చేసి చేసి నిధులు సమకూరుస్తామన్నారు. కొత్త ఐ.టి.డి.ఎ. లు, కొత్త సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు ఏదళ్ల యాదవ్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్,మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శివ కుమార్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,వార్డు కౌన్సిలర్ శ్రీను నాయక్,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి, నెల్లికుదురు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



పిఈటి రాజేందర్‌కు డిఎస్ఓ అనిల్ కుమార్ సన్మానం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ క్రీడోత్సవ సందర్భంగా, మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు వేడుకలను డీస్‌వో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాంచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.దానిలో భాగంగా అంతర్జాతీయ బ్యాడ్మిం టన్ టెంపర్ జిల్లా ప్రజా పరిషత్ ఇనుగుర్తి వ్యాయామ ఉపాధ్యాయుడు, ఇటీవల రాబోయే దేశం నుండి పారిస్ ఒలంపిక్ క్రీడలకు ఎంపైర్‌గా ఎన్నికైన, కొమ్ము రాజేందర్‌ను డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఈవో రామారావు, జిల్లా బేస్‌బాల్ అసోసి యేషన్ అధ్యక్షులు కల్లూరి ప్రభాకర్లు ఘనంగా సన్మానించారు.గతంలో రాజేందర్ ప్రపంచ ఏసియన్, బ్యాడ్మింటన్ ఏషియా బిపిఎల్, అనేక అంతర్జాతీయ, జాతీయ క్రీడలకు జాతీయ క్రీడలకు ఎంపైర్‌గా వ్యవహరించి జిల్లాకు పేరు తేవడం అభినందనీయమని కొనియాడారు.

ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకను పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం' కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు విజయ లలిత, మాట్లాడుతూ గ్రంథస్త భాష నుండి వ్యవహారిక భాషగా మార్పుటకు కృషి చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అటువంటి భాషని మనం గౌరవించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు శ్రీమతి.జి.విజయ లలిత వైస్.ప్రిన్సిపల్ వి.వెంకయ్య, తెలుగుభాషా ఉపాధ్యాయులు ఎస్.స్వప్న, వి.వెంకమ్మ, టి.సంగీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని టిక్య తండా గ్రామ కాంగ్రెస్ కమిటీ మంగళవారం ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు టిక్య తండ గ్రామ కమిటీ జాటోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది టిక్యా తండా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జాటోతు సురేష్, ఉపాధ్యక్షులుగా జాటోత్ మొగిలి, జాటోత్ సాగర్, ప్రధాన కార్యదర్శిలుగా జాటోత్ ప్రవీణ్, జాటోతు మురళి, కోశాధికారులుగా, జాటోత్ అనిల్, జాటోత్ బోరియా, అలాగే యూత్ విభాగం నుండి అధ్యక్షులు జాటోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జాటోత్ యాకు. జాటోతు మహేందర్ ప్రధాన కార్యదర్శి, జాటోతు బాలాజీ, కోశాధికారి జాటోత్ చందు అలాగే మహిళా విభాగం నుండి అధ్యక్షులు జాటోతు పద్మ మోహన్ కిసాన్ సెల్ అధ్యక్షులు జాటోత్ పంతులు ఉపాధ్యక్షులు మోహన్ లుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లపు రాజు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ను మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వడ్డెకొత్తపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కషి చేస్తానని చెప్పారు. సుధాకర్ రావును కలిసిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, విద్యా కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య మాజీ వార్డు సభ్యులు చిలుక బిక్షం, నాయకులు చిలుక వెంకటయ్య, సుంకరి వెంకన్న, జలగం ఎల్లయ్య, ఈదురు వెంకన్న, జలగం జంపయ్య జలగం యాకయ్య, చెరుకు యాకయ్య, చెరుకు ప్రవీణ్, రాంపాక ఉదయ్ కిరణ్, చెరుకు సోమయ్య, ధర్మారపు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు అన్నారు. మంగళవారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ క్రీడతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుడెం పెంపొందిస్తుంది అన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు నవీన్, కిషన్, రత్తు, సాధిక్ పాషా, పీఈటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాభ్యాసంతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యార్థులు విద్యాభ్యాసం తోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోనివనపర్తి పివిఆర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పి.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అభిలాషించారు. క్రీడలు మనకు శారీరక మానసిక ఆంతరంగిక సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. మన పాఠశాలలో విద్యార్థులకు అనేక క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ వారికి ప్రతిరోజు క్రీడా సమయం కేటాయించి క్రీడలలో మంచి నేర్పు సంపాదించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ సందర్భంగా పివిఆర్ గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి పూల మాల సమర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, కవితలు మొదలగు అంశాలు అందరిని ఆకట్టు కున్నవి. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి, తెలుగు బోధకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.మండలం లోని బండ్ల గూడెం గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహంలో జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి భట్టు చైతన్య కోరారు.మండల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని స్థానిక సిహెచ్‌సి ఆస్పత్రి ఎదుట మంగళవారం అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో అవసరమైన సదుపాయాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల వ్యాపిస్తున్నటువంటి సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా మందులను సరఫరా చేయాలని, 30 పడకలుగా ఉన్న ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మంచినీటి సరఫరా అందించాలని డిమాండ్ చేశారు.గర్భిణీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇద్దరు మహిళ గైనకాలజిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గర్భిణీలు, రోగులను దృష్టిలో ఉంచుకుని ల్యాబ్ టెక్నీషియన్‌ను, మెరుగైన సిబ్బందిని నియమించాలని ఆస్పత్రి సూపర్‌డెంట్ చింత రమేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ అందోళనలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఇర్రి రవి ,జిల్లా ఉపాధ్యక్షులు గౌని భద్రయ్య, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు,పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్,విజయ్,ప్రసాద్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గార్ల

నేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 9:00 గంటలకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి షాదిముబారక్, సియంఆర్ఎఫ్, బిసి బంధు చెక్కుల పంపిణీ చేయనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ మండల,గ్రామ శాఖల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లక్ష్మిపురం నుండి చిన్నముప్పారం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

లక్ష్మి పురం గ్రామ యువ నాయకుడు భూక్య ప్రభాకర్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుండి చిన్న ముప్పారానికి వెళ్లే మట్టి దారి పై డాంబర్ రోడ్డు సౌకర్యం కల్పించాలని లక్ష్మీపురం గ్రామ యువ నాయకుడు భూక్య ప్రభాకర్ ప్రజాప్రతినిధులను అధికారులను కోరినట్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం నుండి ముప్పారని గ్రామానికి వెళ్లే దారి చాలా బురద మయంగా ఉండి వాహనదారులు ఇబ్బంది పడుతున్న పడుతున్నారని అన్నారు. ఈ గ్రామం నుండి ముప్పారం మీదగా కేసముద్రం వెళ్లడానికి విద్యార్థులు చదువుకోవడానికి ఈ దారి గుండానే వెళతారని ఈ బురద మయంగా ఉన్న గుంటలో విద్యార్థుల బస్సు ఎక్కడ పడిపోద్దా అనే భయంతో లక్ష్మీపురం గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారన్నారు. మా గ్రామంలో చదువుకోవాలని విద్యార్థులు వైద్య పరంగా హాస్పిటల్‌కి వెళ్లాలన్నా ఇంకే రకాలైన పనులపై వెళ్లాలన్న కూడా ఈ దారి గుండానే పోవాల్సిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న భూక్య ప్రభాకర్ సొంతం ఖర్చులతో దాతల సహకారంతో నైనా ఈ రోడ్డుపై మట్టి పోయించాలని ఉద్దేశంతో కొంతమంది సహకారం కోరగా స్పందించి ఆర్థికంగా కొంత డబ్బును జమ చేసుకొని మిగతా అయినటువంటి ఖర్చు నా సొంత డబ్బులతో లక్ష్మీపురం నుండి ముప్పారం మీదుగా కేసముద్రం వెళ్లే రోడ్డుపై ట్రాక్టర్ల సహాయంతో మట్టి తెప్పించి పోయించడం జరిగిందన్నారు. ఆయనప్పటికీ ఇది సరిపోదని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుపై డాంబర్ రోడ్డు వేయించేందుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. కర్ణాకంటి వెంకట్ రెడ్డి, భూక్యా లాలు,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూక్యా యాకన్నా, బాణాల యాకన్నా,లకావత్ వీరన్న, లకావత్ వెంకన్న, లకావత్ బద్రు,తేజావత్ గణేష్, బాణాల ప్రశాంత్, బానోత్ లింగు, లం కలిసి ట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యుల సహకారంతో బురద గుంటలపై మట్టిపోయడం జరిగిందని తెలిపారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. చిట్యాల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదురు సైదులు తండ్రి వెంకటాద్రి(70) వృద్ధాప్యంతో మృతి చెందారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు మృతుడి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను, అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రయ్య

నవతెలంగాణ-మరిపెడ

బాల్య వివాహాలను, మానవ అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. మంగళవారం లచ్చతండా రైతు వేదిక లో హైదరాబాద్ మహిళా శిశు సంక్షేమ శాఖ మరిపెడ ప్రాజెక్ట్ ,మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పైన అంగన్వాడీ టీచర్స్ కీ రెండు వ రోజు ట్రెనింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య మాట్లాడుతూఐపీసీ యాక్ట్ లోని సెక్షన్స్,ఐ టీ పి ఏ యాక్ట్ లోని సెక్షన్స్,పొక్స్ సో యాక్ట్ లోని సెక్షన్స్,అట్లాగే బాల్య వివాహ చట్టం గురించి ట్రెనింగ్ లోఅవగాహన కల్పించారు.వారి వారి ఏరి యాలలోని ప్రజల కు అవగాహనా ఎలా కల్పించాలో...ఎలా రక్షించాలో...వారికిన్యాయ సహాయం ఎలా చేయాలదానిపై హెల్పింగ్ నంబర్స్ వివరించారు. 1098,181,100,1930 ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే వాటిని ఉపాయగించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ ని 5 గ్రూప్ ల గా చేసి అంశాలమీద రోల్ ప్లే, గ్రూప్ వర్క్, ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ ట్రయినింగ్‌లో అంగన్వాడీ టీచర్స్ వారి అనుభవాలను జోడించి చాలా యాక్టీవ్‌గా ప్రదర్శన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సూపర్వై జరస్ పద్మ, రాణి, శ్రీలత, కవిత, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మిల కృషి చేశారన్నారు.సమాజ జాగతి సంఘాలనుఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేయాలిన్నారు.మొదటి రోజు ప్రీ పరీక్ష, ముగింపు రోజు పోస్ట్ పరీక్ష నిర్వహించి వారి ఇంప్రూవ్ మెంట్ ప్రజెంట్ చేశారు .ఈ ట్రెనింగ్ ఇంత గొప్పగా జరగడానికి మానిటరింగ్ చేసి సహకరించిన మరిపెడ ఐసిడిఎస్ – సీడీపీఓ శిరీషకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావ్యఅంగన్వాడీ సూపెర్వైజర్స్ బి.పద్మ, జి. రాణి, శ్రీలత, కవిత, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, మండలంలోని వివిధ సెక్టార్ నుండి అంగన్వాడీ టీచర్స్‌శిక్షణలో పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎడ్జర్లలో ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరానికి భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, కల్లుగీతకార్మికులు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిఎస్సి ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా కమిటీ పిలుపుమేరకు లేబర్‌కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు మండల కన్వీనర్ కాగితపు రాంబాబు, గ్రామ సర్పంచ్ చిత్తలూరు అనూష వెంకన్న, కెవిపిఎస్ జిల్లా నాయకులు మల్లెపంగు విజయ్, గోపి రమేష్, గ్రామ అధ్యక్షులు గోపి మధుసూదన్, కార్యదర్శి వడ్లకొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలపై విచారణ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం రేగుల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం ఎక్స్ రోడ్ వద్ద నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలపై తాసిల్దార్ నాగరాజు విచారణ నిర్వహించారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేయడం పట్ల తాసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి స్లాబ్ నిర్మాణం చేయడంతో పలువురు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. రాత్రిపూట ఇళ్ల నిర్మాణాలు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇళ్ల యజమానులు నిర్మాణాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో విచారణ చేసిన తాసిల్దార్ నాగరాజు స్వయంగా నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. ఇంటి స్థలం, భవన నిర్మాణం కోసం ఉండవలసిన డాక్యుమెంట్లు కార్యాలయంలో అందజేయాలని నిర్మాణదారులకు నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు.. తాసిల్దార్ నాగరాజు వెంట సూపర్డెంట్ భాస్కర్ తదితరులు ఉన్నారు.



మీసేవ సెంటర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల డిప్యూటీ తహసిల్దార్ వినయ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు గత 10 ఏళ్లలో మీసేవ కేంద్రాలకు ఒకసారి కూడా కమీషన్ పెంచడం లేదని పేర్కొన్నారు. ఏఎంసి పేమెంట్ రద్దు చేయాలని, కరెంట్ బిల్లులు, షాపుల అద్దెలు, ఇంటర్నెట్ బిల్లులు,స్టేషనరీ చార్జీలు పెరిగినందున కమిషన్ కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని సర్వీసులు మీసేవ నుంచి తొలగించారని పహానీలు 1 బి సర్వీసులు మళ్లీ యధావిధిగా చేర్చాలని మీసేవ నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల మీసేవ నిర్వాహకులు సిరికొండ రామారావు, జువాజి శ్యాంసుందర్, లావుడియా వినోద్ కుమార్, పాలకుర్తి సుభాష్, వేముల దామోదర్, బైకానీ రాజ్ కుమార్, ఎ.అనిత మురళీధర్, సూర్యదేవర, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వీవోఎల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మండల వీవోఏ సంఘం ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా డిఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అన్ని రకాల సెర్ప్ పనులు, ఆన్ లైన్ డాటా ఎప్పటికప్పుడు చేయడం జరుగుతుంది కాని వేతనాలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, దీనిపై సంబంధించిన సిసి, ఏపీఎంలను పలుమార్లు అడిగిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. తాము విధులపై నిర్లక్ష్యం చేస్తే ఎక్కడి సెర్ప్ పనులు అక్కడే నిలుస్తాయన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిసిలు మండలాలకు వచ్చి ఐదు సంవత్సరాలుగా ఉండటమే కాక కొందరు సిసిలు విఓఏలను వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిని బదిలీ చేయుటకు వీలు లేకపోయిన కనీసం క్లస్టర్ల మార్పు చేయాలని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో జిల్లాలోని వీవోఏలు పాల్గొన్నారు.

బహుజన ఐక్య సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్య వేదిక (బహుజన ఐక్య సంఘం) మండల అధ్యక్షుడిగా కందుగుల రఘుపతి, మండల యూత్ అధ్యక్షుడుగా నారా రవి కుమార్‌లను ఏకగ్రీవంగా నియమించినట్లుగా బహుజన ఐక్య సంఘము రాష్ట్ర అధ్యక్షుడు భూపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి కొండ రవీందర్‌లు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రఘుపతి, రవి కుమార్ లు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కులపై తమవంతు పోరాటం చేస్తామన్నారు.

మహదేవ్‌పూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తాసిల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లచ్చయ్య యాదవ్ సీనియర్ పాత్రికేయులు రామారావు, మిన్ను భాయి, ముబీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ జిల్లాలోని కాటారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించడం పట్ల మహాదేవపూర్ పలిమెల మండలాల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తూన్నారని అన్నారు. మండలాల ఏర్పాటు కు ముందు పూర్వం తాలూకా సమితిగా వెలుగొంది మహాదేవపూర్ కేంద్రంగా మహాదేవపూర్ పలిమెల కాటారం మహాముత్తారం తాడిచెర్ల మండలాల ప్రజలకు సుపరిపాలన అందిందని అన్నారు. నైజాం కాలం నాటి నుండి మహాదేవపూర్ కు ప్రత్యేక స్థానం కల్పించి పోలీస్ స్టేషన్, అటవీశాఖ, నీటిపారుదల శాఖ కార్యాలయాలతో పాటు వివిధ కార్యాలయాల ఏర్పాటు జరిగి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిందని అన్నారు. ఇదే కాకుండా గత ఐదు దశాబ్దాలుగా 30 పడకల ఆసుపత్రి ద్వారా పాత తాలూకాకు సంబంధించిన ఆయా ప్రాంతాల ప్రజలకు ఇప్పటికీ అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణంలో భాగస్వాములైన ఈ ప్రాంత ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కలలను సాకారం చేశారని అన్నారు. మహాదేవపూర్ ప్రాంతంలో నిర్మించిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాలేశ్వరం ప్రాజెక్టు, దక్షిణ కాశీగా వెలుగొందుతున్న కాలేశ్వరం ముక్తేశ్వర ఆలయం, ప్రకతి సంపదత సహజ వనరులు కలిగి ఉన్నాయని అన్నారు. ప్రజల సౌలభ్యం కోసం జిల్లాల ఏర్పాటులో భాగంగా దేవుళ్ళ పేరుతో యాదాద్రి, భద్రాద్రి, రాజన్న జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వీటన్నిటిని దష్టిలో ఉంచుకొని మహాదేవపూర్ కేంద్రంగా కాలేశ్వరం పేరున రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ కష్ణ పాత్రికేయులు మజీద్ షఫీ శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

జెఏసీ అధ్యక్షుడుగా మాచర్ల మధు నియామకం

నవతెలంగాణ-మల్హర్ రావు

గౌడ సంఘాల జెఏసీ మండల అధ్యక్షుడుగా తాడిచర్ల గ్రామానికి చెందిన మాచర్ల మధును ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, జేఏసీ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియమించారు. మధు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ గౌడ్, చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, జిల్లా మీడియా ఇంచార్జ్ పర్కాల సమ్మయ్య గౌడ్, అఖిల భారత గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్ లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.గౌడ సంఘాల బలోపేతానికి గౌడ హక్కుల సాధన కోసం తమ వంతు కషి చేస్తాననన్నారు.

ములుగు జిల్లాపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగాజ్యోతి దంపతులకు సన్మానం

నవతెలంగాణ-ములుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, వారి సతీమణి సుధారాణి లు మంగళవారంనాడు తొలిసారి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి దంపతులను ఆశీర్వదించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ములుగు జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు, సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బడే నాగజ్యోతి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ములుగు జిల్లాను కూడా ఏర్పాటు



చేసుకోవడం జరిగింది అన్నారు. గతంలోని చెయ్యని విధంగా సీఎం కేసీఆర్ కషితో ములుగు జిల్లాలో నిధులు మంజూరు చేసి అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు.

మహదేవ్‌పూర్‌లో కలెక్టర్ పర్యటన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మహాదేవపూర్ మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు ముందుగా కాళేశ్వరం వెళ్లే రహదారిని ఆనుకొని ఉన్న బీర్ సాగర్ గ్రామానికి వెళ్లే రహదారిని పరిశీలించారు బారి వర్షాలకు దెబ్బతిన్న బీర్ సాగర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పాడైనందున రహదారి మరమ్మతుకు కావలసిన ప్రణాళికను అందించాలని ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు అనంతరం మహాదేవ్ పూర్ లోని టస్సార్ కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన టస్సార్ సిల్క్ నేత కార్మికుల కోసం నిర్మించిన 2స్ షెడ్లను పరిశీలించి వారికి దిశ నిర్దేశం చేశారు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని సందర్శించి కంప్యూటర్ రూమ్ లో ఒక ఏసీ ని ఏర్పాటు చేయాలని లేకుంటే కంప్యూటర్ లు పాడైపోతాయని అన్నారు డిగ్రీ కళాశాలలో చదువు తున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చాలని స్థానిక తాసిల్దార్ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మహాదేవ్ పూర్ జెట్ పి టి సి గుడాల అరుణ,ఎం పి పి రాణిబాయి, ఎంపిడిఓ రవీంద్ర నాథ్,తాసిల్దార్, లక్ష్మీ రాజయ్య,మరియు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం ఐటీఐ కళాశాలకు రూ.50 లక్షల నిధులు కేటాయించాలి

ఐటిఐ కళాశాలను సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలను కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య మంగళవారం సందర్శించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్, అధ్యాపకులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో కనీస వసతులు లేకపోవడం, టాయిలెట్లు, ఫ్యాన్లు, బెంచీలు, అదనపు తరగతి గదులు, కంప్యూటర్లు, ఫ్లోరింగ్ వంటి అనేక రకాల సమస్యలను గుర్తించారు. ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నీ కోరి నిధుల మంజూరు కి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మండల పరిషత్ నుంచి ఐదు లక్షల రూపాయల నిధులను కేటాయించి మరమ్మత్తులను చేపడుతామని హామీ ఇచ్చారు. విద్యాలయాలను, సాంకేతిక విద్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని ఆరోపించారు. కాటారం ఐటిఐ కళాశాలలో సరిపడా బోధన సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు పూర్తిస్థాయిలో రావడంలేదని గుర్తించినట్లు తెలిపారు. టైలరింగ్, డ్రెస్ మేకింగ్ కోడ్స్ లేకపోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు అవకాశాలను కోల్పోతూ ఉపాధి



కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రధాన సమస్యల పరిష్కారానికి 50 లక్షల నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీపీ సమ్మయ్య వెంట కుంభం రమేష్ రెడ్డి, కొమరయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

ప్రజల ప్రాణాలు కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-వాజేడు

మండల వ్యాప్తంగా ప్రజలు విష జ్వరల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, వైద్యం అందక మత్యువాత పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అన్నారు. మంగళవారం ధర్మవరం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశం లో రఘుపతిరావు మాట్లాడుతూ మండలం లో ప్రజలు వ్యాధుల బారిన పడి అల్లాడుతుంటే, వారి ఆరోగ్యాల గురించి పట్టించుకోవాల్సిన ప్రభుత్వం రానున్న ఎన్నికలలో ఎలా గెలవాల అనే జపం చేస్తుందని,వస్తున్నా విష జ్వరాలను ఎలా ఎదురుకోవాలి అనే ప్రణాళిక లేకుంట ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం లేక ప్రజలు ప్రయివేట్ వైద్యం వైపు వెళ్తున్నారని, ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి ప్రజల ప్రాణాలమీద ద్రుష్టి పెట్టాలని అన్నారు, ప్రజలకు వస్తున్నా డెంగీ జ్వరాలకు హాస్పిటల్ లో సరైన మందులు కూడాలేవని, ములుగు ఏజెన్సీకి కేంద్రం అయినా ఏటూరునాగారం ఏరియా హాస్పిటల్ లో ప్లేట్లెట్స్ ఎక్కించే పరికరం కూడా ఏర్పాటు చేయలేక పోతున్నారని, ఐటీడీఏ దష్టిపెట్టకపోవటం దురదష్టకారం అని అన్నారు, విష జ్వరాలు ప్రభులుతున్న, పిఓ,కలెక్టర్ ఎవరు కూడా హాస్పిటల్ లను,ఏరియా హాస్పిటల్స్ సందర్శించక పోవటం విడ్డురంగా ఉందని, ఇకనైనా అధికారులు ప్రభుత్వం ద్రుష్టి పెట్టి, వైద్య సేవలపై ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎండీ దావుద్, గొంది రాజేష్, గుగ్గిళ్ళ దేవయ్య, బోట సత్యం, గౌరారపు చంద్రశేఖర్, తోట సంజీవ్, టింగా పగిడయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ పూర్ మండల కేంద్రము కు చెందిన కురతోట రామచంద్రం అనారోగ్యం తో బాధపడుతూ స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు ను సంప్రదించగా వారు భూపాలపల్లి జెడ్పీ చేర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, ప్రస్తుత బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గారి దష్టికి తీసుకువెళ్లగా సీఎంవో అధికారులతో మాట్లాడి బాధితుడు కురతోట రామచంద్రం కు 14500/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది. ఈ సందర్భంగా మంగళవారంమహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపుచెక్కు పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడానికి కషి చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లు పుట్ట మధుకర్ గారికి, జ శ్రీ హర్షిని గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేస్తూ, పుట్ట మధు అన్న 2014 లో ఎమ్మెల్యే కాక ముందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఉంటాయి అని ఈ నియోజకవర్గంలో ఎవరికి తెలియదు అని గత పాలకులు 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న కూడా నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో లేకుండా అభివధి సంక్షేమ పథకాలు అందకుండా చేశారు అని, పుట్ట మధు అన్న ఎమ్మెల్యే గా గెలిచిన తరువాతే అభివద్ధి అంటే ఎలా ఉంటాదో 4 సంవత్సరాల లో చూపించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ ఆలిం ఖాన్, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చిలం గట్టయ్య , మైనార్టీ నాయకులు ముజ్జు , తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక అధ్యాపకుల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం దామరకుంట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల తాత్కాలిక అధ్యాపకుల కోసం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ పత్రిక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం ఉండి బిఈడి అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అనురాధ తెలిపారు.

మాజీ మంత్రి చందులాల్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మాజీ మంత్రి చందూలాల్‌పై, కుటుంబ సభ్యులపై మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిలు అసత్య ఆరోపణలు మానుకోవాలని బాలాజీ నగర్ సర్పంచ్ ఇస్లావత్ మౌనిక భర్త ఇస్లావత్ వినోద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో మాజీ మంత్రి చందూలాల్ ఓటమికి పల్లా రాజేశ్వర్ రెడ్డి కారణం కాదా అని అన్నారు. అధిష్ఠానానికి తప్పుడు నివేదికల తో కేసీఆర్ కి చందూలాల్ కుటుంబాన్ని దూరం చేసింది పల్లా రాజేశ్వర్ రెడ్డి సత్యవతి రాథోడ్ లే అని అందరికి తెలుసన్నారు. చందూలాల్ ఆరోగ్య పరిస్థితి దష్ట్యా అమెరికా నుండి వైద్యులను రప్పించారన్న మంత్రి మాటలు అబద్ధం అన్నా రు. గత జెడ్పిటిసి ఎన్నికల్లో తుమ్మల హరిబాబుని గెలిపిస్తే గోవిందరావు పేటని దత్తత తీసుకుంటానని ప్రగల్భాలు పలికిన మంత్రి దయాకర్‌రావు ఇప్పుడు ములుగు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్నాళ్ల గోవిందరావు పేట మండ లానికి ఒరిగిందేమి లేదన్నారు. అలాగే ములుగు నియోజకవర్గనికి జరగబోయేది కూడా ఏమీ ఉండదని అన్నారు. నేడు నియోజకవర్గంలో ఎంతో మంది కార్య కర్తలు, నాయకులు చందూలాల్ వల్లే తల ఎత్తుకొని తిరుగుతున్నారన్న విష యాన్ని మర్చిపోవద్దన్నారు. ములుగు నియోజకవర్గం గురించి వల్ల మాలిన ప్రేమ వ్యక్తం చేస్తున్న సత్యవతి రాథోడ్, కవితలు అభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చు చేశారో తెలపాలన్నారు. ఇప్పటికైనా చందులాల్ కుటుంబంపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు.

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



ముదిరాజ్ సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా భూపాలపల్లి మండలం పంబపూర్ గ్రామానికి చెందిన బంటు రమేష్ ఎన్నికయ్యారు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముదిరాజ్ సంఘం సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ , జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ అధ్యక్షుడు జోరుక సదయ్య నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంగం బలోపేతానికి కషి చేస్తానని తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కతజ్ఞతలు తెలిపాడు.

అవార్డులు అందుకున్న అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని పంభాపూర్ సెక్టార్ పరిధిలో కాటాపూర్ అంగన్ వాడీటీచర్లు బీఎల్వో డ్యూటీ లో బెస్ట్ అంగన్‌వాడీ టీచర్, పోషణ అభియాన్ లో బెస్ట్ అంగన్వాడి టీచర్ లు గా గత కలెక్టర్ కష్ణ ఆదిత్య చేతులు మీదుగా అవార్డు గ్రహీతలు ఇందారపు నిర్మల, బొద్దులూరి సరిత లకు మంగళవారం సీనియర్ అంగన్‌వాడీటీచర్, జిల్లా నాయకురాలు కురెందుల సమ్మక్క ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీనియర్ అంగన్‌వాడీ టీచర్ సమ్మక్క మాట్లా డుతూ అవార్డులు తీసుకున్నందుకు సంతప్తిగా ఉందన్నారు. ప్రతి ఒక్క అంగన్ వాడీ టీచర్ సక్రమంగా విధులు నిర్వహించి ఇంకా మరెన్నో, ఎన్నెన్నో అవార్డులు గెలుపొందాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపే లక్ష్యంగా కృషి చేద్దామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ ఆ.ఓ.పా రాష్ట్ర నాయకుడు గుడాల కృష్ణమూర్తి, మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు బిఆర్ఎస్ పార్టీలో మంథని నియోజకవర్గంలో పుట్ట మధు అంటే ఒక రాజకీయ బ్రాండ్ అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు, 2014 ఎన్నికల భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత పుట్ట మధు నియోజకవర్గంలో చాలా మార్పును తీసుకువచ్చారని సామాన్య కార్యకర్త కూడా ఎదగాలని ఉద్దేశంతో అందరికీ పదవులు దక్కే విధంగా కషి చేశారని వెల్లడించారు, ఆదే కాక గత పాలకులకు భిన్నంగా సామాన్య ప్రజలు కూడా ఎమ్మెల్యేకు నేరుగా కలిసే విధంగా ఈ ప్రాంతంలో మార్పుని తీసుకువచ్చారని వెల్లడించారు, పుట్ట మధు బలం బలగం గ్రహించిన అధిష్టానం పుట్ట మధుకు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పుట్ట మధు నియోజకవర్గంలో చేయించిన అభివద్ధిని ప్రజలకు వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ .పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామనిఆయన పేర్కొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంల సమ్మెకు ఆశా వర్కర్ల మద్దతు

నవతెలంగాణ-ములుగు

వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 15 వ రోజు మంగళవారం సమ్మె కొనసాగింది. 15 రోజు సమ్మె కు ఆశా వర్కర్స్ మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండ,సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండ,ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎం లందరిని యధావిధిగా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎం లందరినీ యధావిధిగా "రెగ్యులర్" చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు చుంచు మంజుల, సత్యవతి, రజిత, కవిత, రాజ్యలక్ష్మి సమ్మక్క, సెకండ్ ఏ ఎన్ ఎం లు మంజుల, భాగ్య, లలిత, ఉషా, తిరుమల, నర్సమ్మ, రమ, సుజాత, తిరుపతమ్మ, సులోచన, అనురాధ పాల్గొన్నారు.



నాయి బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నాయి బ్రాహ్మణ సంఘం మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ములుకనూరి భిక్షపతి, మాదాస్ రాజశేఖర్ లు తెలిపారు.మండలంలోని 25 గ్రామాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలందరూ ములకలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్య సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షునిగా మొగుళ్లపల్లికి చెందిన నడిగోటి రామును రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకైనట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా తూముల మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తూముల సురేష్, గౌరవ అధ్యక్షులుగా తుముల నందం, ఉపాధ్యక్షులుగా తూముల రాజు, కురిమిండ్ల వెంకటేష్, కోశాధికారిగా మామిండ్ల నరసయ్య, సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి వెంకట్రావ్, మురారి ప్రవీణ్, ఆర్గనైజర్ గా సూత్రపు జీవన్ సాయి, గౌరవ సలహాదారులుగా ముత్యాల శ్రీనివాస్, మేడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులుగా నడిగోటి తిరుపతి,చేన్న విక్రం, కురిమిండ్ల మొగిలి, సూత్రపు స్వామి, మేడిపల్లి కుమార్ స్వామి, ఆదిమూలం సత్యనారాయణ, మిడిదొడ్డి ఆనందం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం రెండవ సారి నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన నడిగోటి రామును ఆ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు విజిగిరి హనుమయ్య,రాచకొండ తిరుపతి, జిల్లా కోశాధికారి గిద్దమారి సుధాకర్, జిల్లా ముఖ్య సలహాదారులు తూముల రవి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేటి నుండి రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

నేటినుండి అంబేద్కర్ భవన్ ముందు రిలే నిరాహార దీక్షలు మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ అయ్యేవరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందని మహాదేవపూర్ రెవెన్యూ డివిజనల్ సాధన కమిటీ సమన్వయ కమిటీ కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ చైర్మన్ మోటం వెంకటేశ్వర్లు కన్వీనర్లు గడ్డం స్వామివెంకటయ్య సభ్యులు బుర్రి శివరాజ్ సమ్మయ్య ధర్మయ్య పేర్కొన్నారు. రిలే నిరాహారదీక్షకు పలిమెల, కాళేశ్వరం నూతన మండల సాధన కమిటీ సభ్యులు రెండు మండలాల అన్ని పార్టీల నాయకులు కుల సంఘ నాయకులు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపి రిలే నిరాదక్షకు విజయవంతం చేయాలని వారు కోరారు.

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-ఘనపురంమండలంలోని చిల్వూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు పంపినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి చెల్పూర్ గ్రామంలో పేకాట ఆడుతుండగా పక్క సమాచారం మేరకు సోమవారం రాత్రి దాడులు చేసి ఏడుగురి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయ పోస్టులు పెంచి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయ పోస్టులు పెంచి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా విద్యాశాఖ ప్రకటించిన 6612 (5089)పోస్టులే కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటించిన 13086 పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఏఓ ప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. 2017లో డీఎస్సీ నిర్వహించి చేతులు దులుపుకున్నారని అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికి నాలుగైదు సార్లు డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సర్వేలు నిర్వహించి 20,000 నుంచి 30 వేల దాకా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయా పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచించినప్పటికీ లెక్కలోకి తిసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి 13086 పోస్టులు భర్తీ చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారన్నారు. స్వయంగా విద్యాశాఖ నిర్వహించిన సర్వే లోనే 9370 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అదే విధంగా పదోన్నతులు కల్పించాల్సిన పోస్టులు 9979 ఉన్నాయని వాటన్నింటినీ భర్తీ చేసి పదోన్నతులు కల్పించకుండా అవేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిరుద్యోగుల పట్ల చాలామొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ 6612 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ఆమోదం తెలపడం జరిగిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రతి పాఠశాలను సర్వే చేసి ఎక్కడ ఉపాధ్యాయులు ఉన్నారో ఎక్కడ విద్యార్థులు ఉన్నారు ఉపాధ్యాయులు ఉన్న కాడ విద్యార్థులు లేరు



విద్యార్థులు ఉన్న కాడ ఉపాధ్యాయులు లేరు ఈ విధంగా అసంపూర్ణంగా ఉన్న పాఠశాలలు అన్నిటినీ సర్వే చేసి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నిరుద్యోగుల బాగుకోసం మరో ఆలోచన చేసి జంబో నోటిఫికేషన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రకటించిన 13086 పోస్టులు భర్తీ చేస్తే ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి వస్తుందని అనేకమంది పేద మధ్యతరగతి పిల్లలు చదివే పాఠశాలలో విద్యా అందించవచ్చని వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ లో జాబులు (పోస్టులు)పెంచాలని డిమాండ్ చేశారు. లేని యెడల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సునీల్, దేవేందర్, చంటి, స్వామి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వ్యవహారిక భాష ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్లలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను

ఉద్దేశించి తెలుగు ఉపన్యాసకులు మాట్లాడుతూ సామాన్యులకు పూర్తిగా అర్థం కాని గ్రాంధిక భాష స్థానంలో వ్యవహారిక భాషను తీసుకురావడానికి వ్యవహారిక(వాడుక)భాష ఉద్యమంలో పాల్గొని ఆనాటి పాలక అధికారులు వ్యతిరేకించిన కాని పట్టు వదలని విక్రమార్కుడిలా అనేక సంవత్సరాలు ఉద్యమం చేసి చివరికి తాను కోరుకున్నట్టుగా వ్యవహారిక భాషను ప్రవేశ పెట్టడంలో సఫలీకతుడు అయినటువంటి గిడుగు రామ్మూర్తి గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తెలుగు ఉపన్యాసకులు రవీందర్ అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ నరేష్ రమేష్ భరత్, జయపాల్ ఉమామహేశ్వరి సీనియర్ అసిస్టెంట్ రాములు, సబార్డినేట్ షబ్బీర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లిలో మేజర్ ధ్యాన్ చంద్



జన్మదినం సందర్భంగా మంగళవారం "జాతీయ క్రీడా దినోత్సవం"కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు యాలం ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధ్యాన్ చంద్ జీవితం ఆదర్శంగా తీసుకోవాలని చదువు తో పాటు క్రీడల్లో ముందుండాలని సూచించారు. పిడి ఆదినారాయణ మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా దఢంగా ఉండాలంటే క్రీడలు ఆడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం తో పాటు తెలుగు దినోత్సవాన్ని నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా పురాతన సాంప్రదాయ ఆటలైన చదరంగం, పచ్చిసు, వామనగుంటలు వంటి ఆటలు విద్యార్థులకు నేర్పడం జరిగింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగును వ్యవహారిక భాషలోకి మార్చడంలో కషి చేసిన గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహనాచారి పాల్గొని విద్యార్థులకు తెలుగు భాష గురించి వివరించారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని కాళేశ్వరం గ్రామంలో విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మంగళవారం ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జ్ కందికట్ల విజయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగ ఉప కులాలను ఏకం చేయడానికి కాళేశ్వరం గ్రామంలో ఎస్సీ కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని, వర్గీకరణ ధ్యేయంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. వర్గీకరణ విషయంపై ఇరు పార్టీల నాయకులు రాజకీయం కోసం మాదిగలను వాడుకుంటున్నారు తప్ప మాదిగల అభివద్ధికి ఏమాత్రం కషి చేయడం లేదని వాపోయారు. జరుగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేసి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేయాలని, మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. తదనంతరం కాళేశ్వరం గ్రామంలో చక్కినారపు రాజును కాలేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ పేర్కొన్నారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, అధికార ప్రతినిధి మంథని రవితేజ, ఇంజపల్లి ప్రవీణ్, సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల వినతిపత్రాలు

నవతెలంగాణ-ములుగు

14వ రోజు సెకండ్ ఎఎన్ఎం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ సెంటర్‌లో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలుపాలని ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. వారితో పాటుగా వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులకు ప్రజా సంఘాలు, జిల్లా అధ్యక్షులకు వినతి పత్రాలు అందించారు. సెప్టెంబర్ 2న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో మీరందరూ హాజరు కావల్సిందిగా వారిని కోరారు. ఈకార్యక్రమంలో ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ముత్యాల రాజు, సెకండ్ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షులు పాయం సరోజన, ఉపాధ్యక్షురాలు సిలువేరు వజ్ర లు సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన, సిలువేరు వజ్ర, ఆదిలక్ష్మి, రోజా, రజిత, సంపూర్ణ, సూర్యకుమారి, పావని, మమత, స్వప్న, సుజాత, లక్ష్మి, లలిత, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, వరలక్ష్మీ, సమ్మక్క, లలిత, వీరలక్ష్మి, భాగ్యలక్ష్మి, సోమలక్ష్మి, సుజాత, సుశీల, సబిత, సరస్వతి, శాంత, కన్యాకుమారి, రాజేశ్వరి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టి మీది నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-ఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి శంకర్ (48) అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి బాధితుడు శంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడినట్లు ఆయన తెలిపారు బాధితునికి తీవ్ర గాయాలు కావడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగుల ర్యాలీకి డిటిఎఫ్ మద్దతు



నవతెలంగాణ-గోవిందరావుపేట

తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్షణ ఉద్యోగుల శాంతియుత ర్యాలీకి డిటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని డిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు చాప బాబు దొర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహిస్తున్న శాంతియుత ర్యాలీకి డిటిఎఫ్ మద్దతు ఆకాంక్షించారు. సమగ్ర శిక్షణ ఉద్యోగుల వినతి మేరకు వారి శాంతి ర్యాలీకి డిటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని బాబు దొర అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ కార్యదర్శి వై కన్నయ్య సభ్యులు బి సూర్య మరియు సమగ్ర శిక్షణ ఉద్యోగులు భూరెడ్డి విష్ణు, బిక్షపతి, చందు, రజిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ములుగు

ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో దున్నపోతుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు రవితేజ మాట్లాడుతూ మాకు ఉండటానికి హాస్టల్ లేక ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు తెలియజేసినగాని నిరాహార దీక్ష పెట్టిన గాని రెండు రోజులపాటు హాస్టల్ సౌకర్యం ఇస్తానని చెప్పడం తప్ప ఇప్పటివరకు ఎటువంటి హాస్టల్స్ సౌకర్యం కల్పించలేదన్నారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు ఎలా చదువుకోవాలని అన్నారు. రూములు కిరాయికి తీసుకొని ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు ఎలా కట్టాలనీ ఆ రూమ్ కిరాయిలు అన్నారు. తిని తినక ఉంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ లేక చదువులు మార్గం మధ్యలోనే ఆగిపోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, స్వామి ,శివ తదితరులు పాల్గొన్నారు.

కోట గుళ్ళ గోశాలకు దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన పరకాల సన్నీ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం దాన బస్తాలను అందజేశారు. అనంతరం గోమాతలకు పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ సన్నీకి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సన్నీకి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం కొత్తపల్లి తండాలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అజ్మీర బాలకిషన్ కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, పూసాల రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను గుండెల్లో పెట్టి కాపాడుకుంటా



నవతెలంగాణ-ఆత్మకూర్

నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బొల్లం జయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే హుటా ఉటిన ఆమె నివాసానికి చేరుకొని భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. పరామర్శలో ఇర్సడ్ల సదానందం, భయ్యపైడి కళ్యాణ్, మాడిశెట్టి రవి, పాయిరాల రాజేందర్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, పూజారి సత్యనారాయణ, వాసం సురేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు,మున్నూరు కాపు సంఘం నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ ప్రతినిధులు



నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ నడి బొడ్డున ఉన్న శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం నూతన పాలకవర్గం మంగళవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నిన్నపునేని నరేందర్‌ను ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. తూర్పు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం దక్కించుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నూతన పాలకవర్గం దేవాలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, చింతాకుల సునీల్, పాలకమండలి సభ్యులు చైర్మన్ సోమరాజు సత్యనారాయణ, చేకిలం ఉపేందర్, వరయోగుల శ్రీనివాస స్వామి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో తలసీమియా వ్యాధి ఉన్న వ్యాధి గ్రస్తులకు రక్తం చాలా అవసరమని వారికోసం మన చిన్ని ప్రయత్నమే రక్తదాన శిబిరం ఇది మన కర్తవ్యంగా భావించి అందరు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ హనుమకొండ వారి సౌజన్యం తో జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లో' హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రక్త దాన శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని మొత్తం 155 యూనిట్లు రక్తదానం చేసినారు. ఇట్టి కార్యక్రమములో ఆకవరం శ్రీనివాస్‌కుమార్ 54వ సారి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, పుల్లూరు వేణుగోపాల్, డీఎంహెచ్‌వో సాంబశివరావు,టీ జీ వో ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు,టీ ఎన్ జీ వో ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్ ,నాయకులు రాజేష్ గౌడ్ హాజరైనారు.

ఆర్ట్స్ కళాశాలలో గిడుగు రాంమూర్తి జయంతి

నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లో తెలుగు వ్యవహారి భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి 160వ జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘననివాళులు అర్పించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న అయిలయ్య అనంతరం వారు మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు, సవర భాష సృష్టికర్త, రామ్మూర్తి జీవితం తెలుగు వ్యవహారిక భాష కోసం ప్రాచీన కవులతో యుద్ధం చేసిన మహనీయుడు, వ్యాగ శాసనుడు, తెలుగు శాస్త్రవేత్త వారి సేవలు తెలుగు భాషకు ఎంతో అభివద్ధి చేశాడని కొనియాడారు ఈ కార్యక్ర నిర్వాహకులు ఆర్ట్స్ కాలేజీ తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ చిర్ర రాజు , డాక్టర్ కర్రె సదాశివ్,డాక్టర్ సతీష్, డాక్టర్‌జుల సత్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ర్యాలీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా మంగళవారం సుమారు 400మంది క్రీడాకారులు కాశిబుగ్గ నుండి ఓసిటి ఇండోర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించా రు. ఈసందర్భంగా జూడో, క్రికెట్, హ్యాండ్ బాల్ గేమ్స్ నిర్వహించారు. అనం తరం నిత్యానాని అధ్యక్షతన జరిగిన సమావేశానికి బైరబోయి కైలాష్ యాదవ్ ము ఖ్య అతిథిగా హాజరై ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధా నం చేశారు. క్రీడలకు సేవ చేస్తున్న వారిని సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరే టర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్, రాము, డాక్టర్ మల్లికార్జున్ రావు, జన్నుభాస్కర్, పితఃటిలు నారాయణ, అశోక్, కోచ్ లు సుమన్, లింగమూర్తి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 47వ డివిజన్ కు చెందిన ఆరిక్ ఫిలోమిన మంగళవారం మరణించగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆరిక్‌ఫిలోమినభౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులంచారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్,ఇమ్మడి బాబు,మాచర్ల జయకర్, కాసర్ల నగేష్, బర్ల రాజకుమార్,సత్యవరం మధుకర్, అశోక్, కొండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు తప్పనిసరి టీకాలు వేయించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పశువుల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఏనుగల్ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి అన్నారు. గ్రామంలో మంగళవారం గ్రామ పశువైద్య అధికారి చిరంజీవి ఆధ్వర్యం లో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామ సర్పంచ్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. పశువులు ఉన్న రైతులందరూ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బీసీ సామాజిక వర్గానికి 60 సీట్లు ప్రధాన ఎజెండాగా సెప్టెంబర్ 10న బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల శోభారాణి పిలుపునిచ్చారు. మంగళవారం హ నుమకొండ అంబేద్కర్ కూడలిలో బీసీ సంక్షేమ సంఘంహన్మకొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు తుము సులోచన అధ్యక్షతన సింహ గర్జన పోస్టర్‌ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు అయినా బీసీలకు 60 అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని కోరారు. ప్రజలు బిసి అభ్యర్థులకే ఓటేసి గెలిపించాలని ఆకాంక్షించారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బీసీలకు కెసిఆర్ చేసింది శూన్యమని దుయ్యబట్టారు. సులోచన మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు కెసిఆర్ 23 అసెంబ్లీ స్థానాలు కేటాయించి, 40 స్థానాలు బీసీలపై రాజకీయ కక్ష సాధింపు అని ఆరోపించారు. మరోసారి బీసీల ఓట్లు దండుకోవడానికి కెసిఆర్ జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. బీసీలంతా ఏకమై సాధారణ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంజుల, విజయ, రాధిక, తార, సుకన్య, అంజలి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రేవూరి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కీర్య తండా గ్రామానికి చెందిన భానోతు దస్రు ఆర్థిక ఇబ్బందులు తాళలేక క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకొని మరణించారు. మతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మంగళవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు.వారి వెంట పార్టీ మండలఅధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ జటోత్ సంతోష్ నాయక్, మండల నాయకులు గాదం చిన్న రాజ్యాలు,రాపాక కుమారస్వామి, రజా బోయిన వెంకటేష్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

గిరిజనులకిచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-హనుమకొండ

గిరిజనులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ అన్నారు. గిరిజన సమాఖ్య హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం గిరిజన సమాఖ్య అధ్యక్షురాలు ఎల్ రమాదేవి అధ్యక్షతన మంగళవారం బాలసముద్రంలోని జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ మొదటి నుండి గిరిజనులకు మోసం చేస్తున్న కెసిఆర్‌కు రాబోయే ఎన్నికలలో తగినగుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, కేతావత్ రాము. గిరిజన సమాఖ్య నిర్మాణ బాధ్యులు ఎల్లేష్, అంబి సాంబయ్య, స్వరూప. బుజ్జమ్మ. లక్ష్మి,మంగి,సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి గిరిజన గీతాలను ఆలపిస్తూ అందరిని ఉత్తేజపరిచారు.

'దళితబంధు' అందరికీ వర్తింప చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి వర్తింపజేయాలని దళిత సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం బి ఎస్ ఎస్, డివైఎఫ్ఐ, ఏబిఎస్ఎఫ్ జిల్లా నాయకులు మగ్గం సుమన్, మంద సురేష్, నాగుల పవన్ కళ్యాణ్ మహిళలతో కలిసి నిరసన తెలియజేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి వినతి పత్రం సమర్పించారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు మంగళవారం మండలంలోని గోపాలగిరిలో పామాయిల్ కర్మాగారానికి శంకుస్థాపన చేసిన అనంతరం హరిపిరాల గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా లో 6,535 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతున్నది.ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది అని తెలిపారుగోపాలగిరి పామాయిల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 30 టన్నుల నుండి 60 టన్నుల సామర్థ్యంతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి 82 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రూ. 175 కోట్ల వ్యయం అవుతుంది. గంటకు 60 టన్నుల ఆయిల్ ఫామ్ గెలలను మిల్లింగ్ చేసే సామర్థ్యం గల ఈ ఫ్యాక్టరీ దేశంలోనే అతిపెద్దదిఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల సుమారు 300 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారుఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల పామాయిల్ సాగువిస్తీర్ణం పెరగడమే కాక ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులో ఉంటుంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో భారీ బహిరంగ సభ జరిగింది సభలో మహబూబాబాద్ జిల్లాలోని రైతులు పాల్గొన్నారు గతంలో సాగుచేసిన రైతుల వారి అనుభవాలను మిగతా రైతులు పంచుకున్నారు దేశంలోఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను రాజుగా చేయాలనే ఉద్దేశంతో ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు బీమా ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల కోసం కష్టపడుతూ ఉంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు రైతులకు చెడగొట్టే విధంగా ఏడు గంటల విద్యుత్ ఇస్తామంటూ రైతు నడ్డి విడిచి ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఎవరి పథకాలు ఎలా ఉన్నాయో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు జిల్లా కలెక్టర్ కె శశాంక మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ఈ జిల్లా రైతుల అదష్టంగా భావించాలని ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పామాయిల్ రైతులకు రవాణా చార్జీలు తప్పడంతో పాటు ఇక్కడి ప్రజలకు ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు జిల్లాలో 66వేల ఎకరాల సాగుకు అవకాశం ఉందని చిన్న చిన్న కారు రైతులు కూడా ఫామాయిల్ సాగును చేయాలని రైతులకు సూచించారు.

శంకర్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో తొర్రూర్ మండలంలో 200 కోట్ల రూపాయలతో పామాయిల్ కర్మాగారం ఏర్పాటు చేయడం దయాకర్ రావుకి సాధ్యమైందని అన్నారు పామాయిల్ సాగు చేయడం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని రైతులు లక్షాధికారులుగా అవుతారని అన్నారు ఫామ్ ఆయిల్ సాగు చేయడం వల్ల కూలీల ఖర్చు తప్పుతుందని మరియు కోతుల బెడద లేకుండా ఉంటుందని అన్నారు రాష్ట్రంలో నాలుగు ఫ్యాక్టరీలు ఉన్నాయని సిద్దిపేట ఖమ్మం మహబూబాబాద్ జిల్లాలోని ఉన్నాయని సాగు రైతులకు లాభాలు వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర ఆయిల్ షెడ్ చైర్మన్ కంచర్ల రామ కష్టారెడ్డి, ప్రజా ప్రతినిధులు ఈజీఎస్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటిసి మంగళపల శ్రీనివాస్, పి ఎ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కిషోర్ రెడ్డి, సర్పంచులు రావుల మమత, సట్ల నాగలక్ష్మి, ధర్మారపు శ్రీనివాస్, ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ జిల్లా అధికారులు సూర్యనారాయణ, శత్రు నాయక్, తాసిల్దార్ మండల పరిషత్ అభివద్ధి అధికారి కుమార్ జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతర కృషి

రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కషి చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు మంగళవారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో 2కోట్ల రూపాయలతో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందుల యాకయ్య, ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రతీ రైలుకు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేయాలి

పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి రైలుకు అదనపు కోచ్ లను ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. మంగళవారం వరంగల్ రైల్వే స్టేషన్ ముందు పి వై ఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రోజురోజుకు రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నందున వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. విజయవాడ, సికింద్రాబాద్, బల్లార్షా జంక్షన్ లకు మధ్య వారధిగా ఉన్న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ప్రయాణికులు ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణిస్తున్నారని కానీ వారికి తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గత 50 సంవత్సరాలుగా ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పటికీ అందుకు తగిన విధంగా రైల్వే కోచ్ లు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. రైల్వే శాఖ ప్యాసింజర్ రైల్ టికెట్లు పెంచడంతో ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడిందని దానిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైలు గా మార్చడం వల్ల ఆయా మార్గాలలో ప్రయాణికులు రైళ్లను ఉపయోగించుకోలేకపోతున్నారని వాటిని వెంటనే తిరిగి ప్యాసింజర్ రైలుగా మార్చాలన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ చార్జీలను అధికంగా పెంచారని వాటిని వెంటనే తగ్గించాలని అన్నారు. అనంతరం వరంగల్ రైల్వే మేనేజర్ బాలరాజును కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు, పి వై ఎల్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి దినసరి సురేష్ ఉపాధ్యక్షులు సుమన్ సహాయ కార్యదర్శి గంగ్రతి హరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్, విష్ణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాలు అభ్యసన ఫలితాల సాధనకు ప్రయత్నం చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

తరగతి వారి సామర్థ్యాలు అభ్యసన ఫలితాల సాధనకు ప్రయత్నం చేయాలని జిల్లా క్వాలిటీ కో- ఆర్డినేటర్ ఎ. శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం సామర్థ్యాలు-అభ్యసన ఫలితాలు సాధనకోసం ఉన్నతి అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామర్థ్యాల సాధన కోసం అందుకు అవసరమైన కనీస స్థాయిసామర్థ్యాల సాధనతో ప్రారంభించి, తరగతివారీ సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల సాధనకోసం విద్యాశాఖ చేపట్టిన మహోన్నత కార్యమమే ఉన్నతి అని ఆయన అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే 'ఉన్నతి' మొదటి రోజు కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ తెలుగు భాషోపాధ్యాయులు క్రియా శీలకంగా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శిక్షణా కేంద్ర పరిశీలకులు జి. రాజన్న మాట్లాడుతూ మాతభాషలో పట్టు సాధించిన పిల్లలు అన్నివిషయాల్లో రాణిస్తారన్నారు. విద్యార్థులంద రిలో మౌలిక సామర్థ్యాల సాధనకు ప్రయత్నం చేయాలన్నారు. శిక్షణా కేంద్ర కోర్సు సంచాలకులు బి. మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మాతభాష బోధకులకు పాఠశాలలో ప్రత్యేక స్థానముంటుందని, తెలుగులో బాలలందరూ అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉన్నతి' ఆసరాగా చేసుకొని పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలను రూపొందించాలన్నారు. శిక్షణ నిర్వహించబడుచున్న పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు, రిసోర్స్ పర్సన్స్ వి. నరేందర్ రెడ్డి, ప్రభాకర్, విష్ణుమూర్తి, భద్రయ్య ఏడు మండలాల తెలుగు ఉపాధ్యాయులు 116 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ-హన్మకొండ

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సమరయోధుల పాత్ర గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) వరంగల్ క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలుగు స్వతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ను మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుదైన చిత్రాలను కమిషనర్ రిజ్వాన్‌భాషా షేక్ ఆసక్తిగా వీక్షించారు. అనంతరం సీబీసీ వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఐఐఎస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .సీబీఐ వరంగల్ ఆధ్వర్యంలో జీజీహెచ్‌ఎస్ విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్, వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదానశిబిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి అతిదులుగా రెడ్‌క్రాస్ పాలకవర్గం విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ ఆర్గనైజర్లను, రక్తదాతలను రెడ్ క్రాస్ పాలకవర్గం పక్షమున అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీనివాస్‌రావు, పుల్లూరు వేణు గోపాల్, మురుగన్ యాడ్స్ బొడ్ల రవీందర్‌నాథ్,కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్‌రాజు), గుల్లెపెల్లి శివ కుమార్, బొట్టు కమలాకర్, గజ్జెల సుమన్,రాజ్‌కుమార్, ప్రకాష్ ,ముస్తఫా, రవి కుమార్, పోలీస్ కానిస్టేబుళ్లు పసునుంటి రమేష్, చంద్రశేఖర్ , ప్రేమ్ కుమార్, వెంకట్,శివ,నరేష్, అర్జున్,నవీన్‌కుమార్,సాయికుమార్,మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పాఠశాలన్ని సందర్శించి, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ వికాసం-ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల మరియు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న అన్ని ఖాళీలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఉద్యోగులకు మధ్యంతర భతిని (ఐ ఆర్) ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనుముల రవీందర్, బాలోజు బ్రహ్మచారి సభ్యులు రాము,సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి చెల్లించాలి : టీపీటీఎఫ్

హనుమకొండ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఖిలా వరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బెస్తం చెరువు లక్ష్మిపురం, తిమ్మాపురం, రామ్ గోపాల్ పురం వసంతాపురం, గాడిపెల్లి, నల్లకుంట, దూపకుంట, గుంటూరుపల్లి, శంభునిపేట తదితర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాల లో పాల్గొన్న టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించావని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో టి పి టి ఎఫ్ ,ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ ,మనుపాటి వెంకట్,అశోక్, ఖిలా వరంగల్.మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పూర్ణ చందర్, రమేష్, ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మితే మోసపోతాం

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల,నేతల మాయమాటలు నమ్మితే మోసపోయి గోస పడతామని టిడిపి వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సాధారణ ఎన్నికల ముందు రైతులకు,మహిళలకు నిరుద్యోగులకు, గిరిజనులకు, దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని టిడిపి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ సంగీతకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కందుకూరి నరేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానాల వర్షాలు కురిపించాలని వారి మాయ మాటలు నమ్మిన ప్రజలు నమ్మి ఓట్లేస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వ వనరులను దోచుకుంటూ మోసం చేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్రూమ్ లకు మొదటిసారి ఏడు లక్షలు, తర్వాత 5 లక్షలు ఇస్తానని ఇప్పుడు 3 లక్షలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రతిఒక్క నిరుద్యోగికి రూ. 1,80,000 ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బందు ఎన్నికల ముందే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో బిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా యువత,దళితులు తరిమి కొడతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కోఆర్డినేటర్ జనార్ధన్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నల్ల రవి,మండల నాయకులు వెంకన్న,సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పింగిలిలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో సెప్టెంబర్ రెండవ తేదీన టి ఎస్‌కేసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ డిఈఈటి వారి సంయుక్త ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేసినాడు. ఈ జాబ్ మేళాలో టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ విద్యార్థులుఅవకాశాన్ని వినియోగించు కోవాలని ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి, టిఎస్కేసి కో-ఆర్డినేటర్ ఎస్ కవిత తెలియజేశారు.

టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ ఆదేశాలతో, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గా మహమ్మద్ నసుర్, ప్రధాన కార్యదర్శిగా సోరుపాక రాజ్ కుమార్ లను ,నియమిస్తున్నట్లు పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేచేశారు. అధ్యక్షులుగా నియమితులైన మహమ్మద్ నసుర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసే విధంగా పని చేస్తామని,మా నియామకానికి సహకరించిన వారికి. కతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్‌గా లింగారెడ్డి

నవతెలంగాణ-సంగెం

గీసుగొండ మండల రైతుసమన్వయసమితీ కన్వీనర్ గా కొమ్మాల గ్రామానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు వీరాటి లింగారెడ్డిని నియమిస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రకటించారు.గతంలో ఇదే పదవిలో కొనసాగిన ఎలుకుర్తికి చెందిన బొమ్మినేని మాధవరెడ్డి గుండెపోటుతో మతిచెందడంతో వారి స్థానంలో వీరాటి లింగారెడ్డిని నియమించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

రాష్ట్రస్థాయిలో గ్రామానికి మంచి పేరు తేవాలి

నవతెలంగాణ-శాయంపేట

సెప్టెంబర్ నెలలో సిద్దిపేటలో జరిగే త్రో బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శాయంపేట గ్రామానికి మంచి పేరు తేవాలని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇషా ఫౌండేషన్ గ్రామోత్సవాలు ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 21 ఏళ్లకు పైబడిన క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించగా త్రో బాల్ మహిళా విభాగం జిల్లా స్థాయి క్రీడలలో శాయంపేట గ్రామానికి చెందిన టీంసభ్యులు శ్వేత, చైతన్య, శరణ్య, లావణ్య, ధనలక్ష్మి, మహాలక్ష్మి, మానస, కవిత లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై పిల్లలు పరిజ్ఞానం పెంచుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలుగుభాషపై పిల్లలు పరిజ్ఞానాన్ని పెంచుకోవాలనిహెచ్‌ఎం శశికళ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు

నవతెలంగాణ-దామెర

దామెరలోని ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చిదిరాల దినేష్ రెడ్డి పాల్గొని ధ్యాన్చంద్ పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి అతని జయంతి గురించి జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కొని పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, పితఃటి ప్రభాకర్, విజయ్, రమ్య మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సన్మానించిన బీఎల్‌వోలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సుభాషిని, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ ను మంగళవారం బిఎల్వోలు శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో తహసిల్దార్ సుభాషిని మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో బుధవారం బిఎల్వోలు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి నూతనంగా విడుదల చేసిన ఓటర్ల జాబితాను చదివి ప్రజలకు వినిపించాలన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించాలని, ప్రజల నుండి అభ్యంతరాలు ఎదురైతే తీర్మానాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మారై శరత్ కుమార్, ఏఆర్ఐ హుస్సేన్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో పుస్కోస్ విద్యార్థులకు రజితం



నవతెలంగాణ-వర్ధన్నపేట

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని హర్యానా రాష్ట్రంలో జింజర్ జిల్లా నందు గల మహర్షి దయానంద సరస్వతి అను ఇండోర్ స్టేడియంలో ఈనెల 26, 27 తేదీలలో హర్యానా రాష్ట్రంలో జాతీయ గ్రామీణ క్రీడా సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా సెటిల్ బ్యాట్మెంటన్ రంగంలో ఎంపికైన పుస్కోస్ పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో డబుల్స్ బి. జస్వంత్, బి పరమేష్ పాల్గొని రజిత పథకం సాధించారు.14 విభాగంలో టీ. అరవింద్ పాల్గొని రజిత పథకాన్ని సాధించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డైసీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల తెలుగుఉపాధ్యాయుడు కే.బి కష్ణ మాట్లాడుతూ తెలుగు ప్రాముఖ్యతను తెలుగు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ ఆంటోనీ పాఠశాల అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ జెనీఫర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.